## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:21 | బుధవారం అక్టోబర్ 07, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# ఆ 45 ఎకరాలు ఎక్కడ?

## ఎర్రవల్లి భూములపై సీఎం సమీక్ష

**రికార్డుల్లో 388.. క్షేత్రస్థాయిలో 343 ఎకరాలు**

- 45 ఎకరాలపై తేల్చాలని ఆదేశం
- భూముల గుర్తింపునకు సర్వే నోటిఫికేషన్
- కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అమరవీరుల కాలనీకి సీఎం ఆదేశం



హైదరాబాద్: ఎర్రవల్లి, వెంకటాపురం భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. రెండు గ్రామాల్లో సర్వే వివరాలను అధికారులు సీఎంకు తెలిపారు. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా.. క్షేత్రస్థాయిలో సర్వేలో మాత్రం 343 ఎకరాలు మాత్రమే ఉందని అధికారులు పేర్కొన్నారు. మిగతా 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను సీఎం ఆదేశించారు. భూమి గుర్తింపు కోసం ఎర్రవల్లి, వెంకటాపురంలో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. రెవెన్యూ రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి అధికారులు నోటీసులు ఇవ్వనున్నారు. సర్వే నెం.325లో తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మించాలని, అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీఎం ఆదేశించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగించాలని సూచించారు. జూన్ 2లోగా అమరవీరుల కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం.

# గిరిజన యువతకు ఉపాధి

## ఎకో టూరిజం ప్రాజెక్టులతో కొత్త అనుభూతి

**నగర వనాల్లో స్వచ్ఛమైన, ఆహ్లాదకర వాతావరణం అన్ని ప్రాంతాలను కలిపేలా పర్యాటక అభివృద్ధి నగర వన యోజన పథకంలో భాగంగా రాష్ట్రంలోని 6 నగరవనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**



రాష్ట్ర ప్రజలను ప్రకృతిలో మమేకం చేసి, వారికి మరిచిపోని మధురానుభూతులను ఇవ్వడంతోపాటు, గిరిజనులకు ఎకో టూరిజం జీవనోపాధులు మెరుగుపర్చడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంత అందాల నుంచి కోటప్పకొండ ఆధ్యాత్మిక ప్రయాణం వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్యాటక కళను తీసుకొచ్చేలా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమైన 6 నగరవనాలను ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగర వన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 నగరవనాలుంటే, ఇప్పుడు ప్రారంభించిన ఆరు నగరవనాలతో కలిపి 25 నగరవనాలు రాష్ట్రంలో ఏర్పడతాయి. 305 హెక్టార్లలో, రూ.13 కోట్లతో అభివృద్ధి చేసిన ఈ నగరవనాలు కేవలం మొక్కలు నాటే ప్రాంతాలుగా కాకుండా, ప్రజలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లే మార్గంగా ఉంటాయి. నగరవనాల్లో సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ లు, పిల్లలు ఆడుకునే ప్రాంతాలు, జిమ్ పరికరాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో, స్వచ్ఛమైన అందాలతో నగరవనాలు ఆరోగ్యం, ఆహ్లాదం, ప్రకృతి అవగాహన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం.



## బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్

(సికింద్రాబాద్): బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆస్పత్రి వద్ద క్రిశాంక్ బ్యానర్లు ఏర్పాటు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. మంగళవారం ఉదయం ఆయన్ను అరెస్ట్ చేశారు.



## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుడి వద్ద బుల్లెట్.. కలకలం

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో కలకలం రేగింది. హైదరాబాద్ నుంచి అబుదాబి వెళ్లే ప్రయాణికుడి వద్ద బుల్లెట్ ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. అనంతరం అతడిని పోలీసులకు అప్పగించారు. విమానాశ్రయం లోపలికి వెళ్లేముందు తనిఖీ చేస్తుండగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ ఉన్నట్టు గుర్తించారు.

# ఈసీని బీజేపీ అనుబంధ సంస్థలా మార్చేశారు!

## రాష్ట్రవ్యాప్తంగా 'ఓట్ బచావో - దేశ్ బచావో' ఉద్యమం



మిగతాది 2లో

--రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు విపక్షాల పోరుబాట
--రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# ఫాం-7పై

## అసదుద్దీన్ కీలక వ్యాఖ్యలు

- ముస్లింలను టార్గెట్ చేస్తున్నారు
- బీజేపీ నేతలే ఫాం-7 ఇస్తున్నారు
- బల్క్ ఫాం-7పై కేసులు పెట్టాలి
- ఎస్ఐఆర్‌లో అర్హుల పేర్లు తొలగింపు?
- తెలంగాణలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు
- తప్పుడు ఫాం-7పై చర్యలు తప్పవు: సీఈవో



2లో..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్(ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ) అంశానికి సంబంధించి ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలే ముస్లింలపై ఫాం-7 ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# యువత మత్తుకు బానిస కావొద్దు

- మత్తు పదార్థాలతో కుటుంబాలు చిన్నాభిన్నం
- యువతలో అవగాహన పెంచాలి
- మత్తుకు దూరంగా ఉండాలి: మంత్రి వివేక్
- 'నషా ముక్త్ భారత్'పై అవగాహన ర్యాలీ
- మత్తు రహిత సమాజానికి అందరూ భాగస్వాములు కావాలి

2లో

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు



హైదరాబాద్: లైంగిక వేధింపుల కేసులో అరెస్టయిన ఉదయ్ కృష్ణారెడ్డికి 67 రోజుల తర్వాత ఉప్పరపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని, ప్రతి ఆదివారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని న్యాయమూర్తి బెయిల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణలతో అత్తాపూర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. జూలై 29న నల్గొండ జిల్లా దామరచర్ల సమీపంలో పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్టు చేసి, ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

# బండి సంజయ్‌కు బంపరాఫర్

- బండి సంజయ్‌కు కీలక బాధ్యతలు?
- ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నియామకం?
- తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్
- కేడర్‌లో జోష్ నింపే యత్నం
- మరో భారీ పాదయాత్రకు ప్రతిపాదన
- దసరాకు ప్రకటన వచ్చే అవకాశం?
- బండి దూకుడుతో బీజేపీ వ్యూహం



2లో

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలపై బీజేపీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో అధికార పక్షాన్ని దీటుగా ఎదుర్కొంటూ, కేడర్‌లో నూతనోత్సాహం నింపే లక్ష్యంతో బీజేపీ అగ్రనాయకత్వం పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ పగ్గాలను మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు అప్పగించేందుకు రంగం సిద్ధ మవుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ దూకుడు అనగానే ముందుగా గుర్తుకువచ్చే పేరు బండి సంజయ్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గతంలో ఆయన రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పార్టీ శ్రేణుల్లో కన్పించిన ఉత్సాహం, అధికార పార్టీపై చేపట్టిన పోరాటాలు కేడర్‌ను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మిగతాది 2లో

# దేశంలో తొలి గ్రీన్‌ఫీల్డ్ కమ్యూనిటీ కిచెన్

- సూర్యాపేటలో శంకుస్థాపన
- రూ.9.60 కోట్లతో నిర్మాణం
- మెగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు
- సింగరేణి ఆధ్వర్యంలో ప్రాజెక్టు
- భట్టి, ఉత్తమ్ చేతుల మీదుగా శంకుస్థాపన
- అవసరమైతే మరిన్ని నిధులు



2లో

సూర్యాపేట: సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఎస్.ఎం. పేటలో మెగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు.

# కేసీఆర్, రేవంత్ కుటుంబాల ఆస్తులపై విచారణ జరపండి..

ఎన్నికల అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తుల కంటే అదనంగా ఏమైనా ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించాలని కోరారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు కూడా ఫిర్యాదు పంపనున్నట్లు తెలిపారు.
తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య సాగుతున్న రాజకీయ ఆరోపణల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు భారీగా ఆస్తులు ఉన్నాయంటూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు ఆరోపిస్తుండగా.. వాటికి బీఆర్ఎస్ కౌంటర్ ఇస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులకు భారీగా ఆస్తులు ఉన్నాయంటూ గులాబీ నేతలు ప్రతివిమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్, రేవంత్ రెడ్డి కుటుంబాలకు భారీగా ఆస్తులు ఉన్నాయంటూ బీజేపీ కూడా మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ వివాదంలోకి బీజేపీ నేత, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు కూడా ఎంట్రీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన ఆస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని రఘునందన్ రావు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిపై మరొకరు చేస్తున్న ఆస్తుల ఆరోపణల్లో నిజానిజాలను వెలికితీయాలని కోరారు. ఈ ఫిర్యాదును ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)గా లేదా విచారణకు సంబంధించిన ఇతర తగిన రూపంలో స్వీకరించాలని హైకోర్టు జస్టిస్‌ను విజ్ఞప్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.

రేవంత్ రెడ్డి, కేటీఆర్‌తో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పరస్పరం చేసుకుంటున్న ఆరోపణలపై స్వతంత్రంగా విచారణ జరగాల్సిన అవసరం ఉందని రఘునందన్ రావు పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీన తాను చేసిన ప్రకటనకు అనుగుణంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. పత్రికల్లో ప్రచురితమైన కథనాలు, ఆరోపణలకు సంబంధించిన వివరాలను సేకరించి, అవసరమైన పత్రాలను ఫిర్యాదుకు జతచేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నప్పటికీ.. వాటిపై న్యాయపరమైన విచారణ కోరేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని ఆయన ప్రశ్నించారు. అందుకే తానే నేరుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఆశ్రయించినట్లు వివరించారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబం లక్ష కోట్ల రూపాయలు దోచుకుందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని పేర్కొన్న రఘునందన్ రావు.. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో రూ.50 వేల కోట్లు సంపాదించారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని కోరారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులతో పాటు, వాటికి మించి ఇతర ఆస్తులు ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆరోపణలు నిజమా కాదా అన్నది న్యాయ విచారణ ద్వారానే తేలాలని.. ప్రజలకు వాస్తవాలు తెలియాలని రఘునందన్ రావు అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి కుటుంబానికి సంబంధించి ప్రతిపక్ష నేతలు ప్రస్తావిస్తున్న మెడికవర్ ఆస్పత్రి, స్కూళ్లు, ఇతర వ్యాపారాలకు సంబంధించిన ఆరోపణలపైనా నిజానిజాలు బయటపడాల్సిన అవసరం ఉందని రఘునందన్ రావు పేర్కొన్నారు. అక్రమంగా సంపాదించినట్లు నిర్ధారణ అయిన సొమ్మును తిరిగి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కూడా తాను ఫిర్యాదును తపాలా ద్వారా పంపించనున్నట్లు రఘునందన్ రావు తెలిపారు. ఆస్తుల అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సమయంలో రఘునందన్ రావు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఫాం-7పై అసదుద్దీన్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి
ఓ వర్గాన్ని టార్గెట్ చేసి ఫాం-7 దరఖాస్తులు ఇస్తున్నారని మండిపడ్డారు. బల్క్‌గా ఫాం-7 ఇచ్చిన వారిపై కేసులు పెట్టాలంటూ అసదుద్దీన్ ధ్వజమెత్తారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఎస్ఐఆర్‌లో పేరు ఉండటం లేదన్నారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు అసదుద్దీన్.

కాగా, తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్‌పై చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్(సీఈవో) సుదర్శన్ రెడ్డి నిన్న(సోమవారం, అక్టోబర్ 5వ తేదీ)హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫారం-6, 6ఏ, 7, 8లో తప్పుడు ప్రకటనలు చేస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ప్రధానంగా ఫారం-7లో బల్క్ దరఖాస్తుల అంశానికి సంబంధింది ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు.. మంత్రి వివేక్ వెంకటస్వామి

మొదటి పేజీ తరువాయి
యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు.. మంత్రి వివేక్ వెంకటస్వామి
మెదక్: మెదక్ జిల్లా కేంద్రంలో 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ర్యాలీని ప్రారంభించారు.
చరిత్రపుస్తకాలు చదవండి
ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. 'నషా ముక్త్ భారత్' మంచి కార్యక్రమమని అన్నారు. దేశంలోని యువత మత్తు పదార్థాలకు బానిసవుతున్న పరిస్థితి ఆందోళనకరమని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం కారణంగా కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయన్నారు.

మత్తు పదార్థాల వ్యతిరేకంగా గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా చేపడుతున్న కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఒక సందేశంగా నిలుస్తుందని తెలిపారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

## పెరగనున్న విద్యుత్ చార్జీలు
## ప్రజలపై రూ.5,420 కోట్ల భారం

దసరా, దీపావళి పండుగ ముందు ప్రభుత్వం ఏదైనా శుభవార్త చెప్తదేమో అని ఎదురు చూస్తున్న ప్రజలకు పిడుగు లాంటి వార్త తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.
ప్రజలపై రూ. 5,420 కోట్ల విద్యుత్ భారాన్ని మోపేందుకు ఈ సర్కారు సిద్ధమవుతున్నదని తెలిపారు. కరువు, ఎల్ నినో, పెరిగిన నిత్యావసర ధరలతో బాధపడుతున్న ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపొద్దని, తక్షణమే పెంచిన ఛార్జీలను తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని హరీష్ అన్నారు.

## బండి సంజయ్‌కు బంపరాఫర్

మొదటి పేజీ తరువాయి
ప్రస్తుతం పార్టీని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లాలంటే బండి సంజయ్ దూకుడు రాజకీయ శైలియే సరైనదనే భావనకు బీజేపీ అధిష్టానం వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే ఆయనను ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్ పీఠంపై కూర్చోబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.

### మరో పాదయాత్రకు రంగం సిద్ధం?
2022లో రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో బండి సంజయ్ 'ప్రజా సంగ్రామ యాత్ర' పేరుతో పాదయాత్ర చేశారు. దాదాపు 57అసెంబ్లీ నియోజకవర్గాలు, సుమారు 1,592 కిలోమీటర్లకు పైగా సాగిన ఈ పాదయాత్ర ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రజలను కలుస్తూ మొత్తం ఐదు విడతలుగా సాగింది. బండి సంజయ్ చేపట్టిన పాదయాత్ర పార్టీని ఏవిధంగా గ్రామీణ ప్రాంతాలకు, ప్రజల్లోకి తీసుకెళ్లిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే ఫార్ములాను మరోసారి రిపీట్ చేయాలని హైకమాండ్ యోచిస్తోంది. పార్టీ కేడర్‌లో జోష్‌ను నింపేందుకు, ప్రజల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బండి సంజయ్‌తో మరో భారీ పాదయాత్ర చేయించాలనే ప్రతిపాదన ప్రస్తుతం కమలదళంలో చర్చనీయాంశమైంది.

### దసరా ముహూర్తం.. పండగ కానుకగా ప్రకటన?
రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ పరిణామాలపై దసరా పండుగ వేళ అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. విజయదశమి రోజున చెడుపై మంచి సాధించిన విజయంలాగే, తెలంగాణ రాజకీయాల్లో తమ పార్టీ పుంజుకునేందుకు ఈ నిర్ణయం నాంది పలకనుందని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. మొత్తానికి, బండి సంజయ్‌కు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా తెలంగాణ రాజకీయ సమీకరణాలను ఒక్కసారిగా తమ వైపు తిప్పుకోవాలని బీజేపీ హైకమాండ్ వేస్తున్న ఈ పావులు ఎంతవరకు ఫలిస్తాయో వేచి చూడాలి!

## ధర ఉడుకుతోంది..! సామాన్యుడి వంటింటిపై బియ్యం భారం



తెలంగాణలో బియ్యం ధరలు సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. కిలో సన్న బియ్యం ధర రూ.80 నుంచి రూ.90 వరకు చేరడంతో వంటింటి బడ్జెట్‌పై భారం పెరిగింది. ఎల్‌నినో ప్రభావం, ముందస్తు నిల్వలు, ఇతర రాష్ట్రాలకు పెరిగిన డిమాండ్, ప్రభుత్వ కొనుగోళ్లు, రవాణా-మిల్లింగ్ ఖర్చులు వంటి కారణాలతో ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.
ధర ఉడుకుతోంది..! సామాన్యుడి వంటింటిపై బియ్యం భారం

మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా తయారైంది సామాన్యుడి పరిస్థితి. ఇప్పటికే పప్పులు, నూనెలు, ఉప్పు వంటి నిత్యావసరాల ధరలు భారం మోపుతుండగా.. ఇప్పుడు బియ్యం ధరలు కూడా షాకిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు కిలో రూ.45 నుంచి రూ.50 మధ్య ఉన్న సన్న బియ్యం ధరలు ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 వరకు చేరడం వంటింటి బడ్జెట్‌ను బెంబేలెత్తిస్తోంది. తెలంగాణలో సన్నాల సాగు రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ బియ్యం ధరలు మాత్రం తగ్గకపోవడం వినియోగదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. అసలు ఈ ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? ఇది సహజమైన పెరుగుదలా? వ్యాపారుల నిల్వల ప్రభావమా? ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితుల ప్రభావమా? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

### రెండేళ్లలోనే భారీగా పెరిగిన ధరలు
మరీ ముఖ్యంగా గత రెండు నెలల్లో బియ్యం ధరలు ఒక్కసారిగా పెరగడం సామాన్యులను షాక్‌కు గురిచేస్తోంది. గత ఏడాది గరిష్ఠంగా కిలో రూ.60 వరకు ఉన్న బియ్యం ధర ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90కు చేరింది. గత కొన్నేళ్ల ధరలను పరిశీలిస్తే.. 2020లో కిలో బియ్యం రూ.35 నుంచి రూ.42, 2021లో రూ.38 నుంచి రూ.44, 2022లో రూ.40 నుంచి రూ.46, 2023లో రూ.42 నుంచి రూ.50, 2024లో రూ.45 నుంచి రూ.55, 2025లో రూ.50 నుంచి రూ.70 వరకు పలికింది. అయితే 2026లో మాత్రం కిలో ధర ఏకంగా రూ.80 నుంచి రూ.90కు చేరింది. అంటే గతంలో ఏడాదికి రూ.5 నుంచి రూ.10 వరకు పెరుగుతూ వచ్చిన ధర.. ఈ ఏడాది ఏకంగా రూ.20 నుంచి రూ.25 వరకు పెరగడం ఆందోళన కలిగిస్తోంది.

### ఎల్‌నినో ప్రభావం.. ముందస్తు నిల్వలే కారణమా?
బియ్యం ధరల పెరుగుదలకు వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కూడా ఒక కారణంగా వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. రానున్న పంట దిగుబడిపై అనిశ్చితి ఉంటుందన్న అంచనాలతో హోల్‌సేల్ వ్యాపారులు, ప్యాకింగ్ కంపెనీలు సన్న బియ్యాన్ని ముందుగానే పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ముందస్తు కొనుగోళ్ల కారణంగా మార్కెట్‌లో లభ్యత తగ్గి ధరలు పెరుగుతున్నాయన్న వాదన వినిపిస్తోంది. మరోవైపు ప్రభుత్వ కస్టమ్ మిల్లింగ్ కింద సేకరించిన ధాన్యంలో అక్రమాలు జరగడం, నాణ్యమైన బియ్యం పక్కదారి పట్టడం వంటి అంశాలు కూడా మార్కెట్‌లో బియ్యం లభ్యతపై ప్రభావం చూపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

### తెలంగాణ సన్న బియ్యానికి ఇతర రాష్ట్రాల్లో భారీ డిమాండ్
తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, బీపీటీ వంటి నాణ్యమైన సన్న రకాలకు ఇతర రాష్ట్రాల్లో భారీ డిమాండ్ ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యాపారులు తెలంగాణలోని నల్లగొండ, నిజామాబాద్, ఖమ్మం వంటి జిల్లాలకు వచ్చి రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు తరలిస్తున్నారనే వాదన ఉంది. దీంతో రాష్ట్రంలోని స్థానిక మార్కెట్లలో సన్న ధాన్యం లభ్యత తగ్గి, చివరకు బియ్యం ధరలపై ప్రభావం పడుతోందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

### ప్రభుత్వ బోనస్‌తో ఓపెన్ మార్కెట్‌కు తగ్గిన సరఫరా?
తెలంగాణ ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తోంది. అలాగే పాఠశాలలు, రేషన్ షాపులకు సన్న బియ్యం సేకరిస్తోంది. దీంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఎక్కువగా విక్రయిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం సానుకూల పరిణామమే అయినప్పటికీ.. ప్రైవేట్ మిల్లర్లు, ఓపెన్ మార్కెట్ వ్యాపారులకు అందుబాటులో ఉండే సన్న ధాన్యం పరిమాణం తగ్గుతోంది. ఫలితంగా బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం ధర క్వింటాకు సుమారు రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

### రవాణా, మిల్లింగ్, ప్యాకింగ్ ఖర్చుల భారం కూడా..
ధాన్యం ధర పెరగడంతో పాటు రవాణా, మిల్లింగ్, ప్యాకింగ్, విద్యుత్ వంటి ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఇవన్నీ కలిసివచ్చి చివరకు వినియోగదారుడిపై భారం పడుతోంది. కిలో బియ్యం రూ.80 నుంచి రూ.90 వరకు చేరడంతో నెలవారీ కుటుంబ బడ్జెట్‌లో బియ్యం కోసం కేటాయించాల్సిన మొత్తం గణనీయంగా పెరిగింది. పప్పులు, ఉప్పు వంటి ఇతర వస్తువుల ధరలు పెరిగితే కొంత మేర సర్దుబాటు చేసుకోవచ్చని.. కానీ బియ్యం ధర పెరిగితే మాత్రం తప్పనిసరిగా కొనాల్సిందేనని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బియ్యం ధర సెంచరీ కొడుతుందా?
ప్రస్తుతం కిలో బియ్యం ధర రూ.80 నుంచి రూ.90 మధ్య ఉండటంతో.. ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే ధర రూ.100 మార్క్‌ను తాకే అవకాశాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. బియ్యం వంటి నిత్యావసర వస్తువు ధర సామాన్యులపై మరింత భారం పడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని వినియోగదారులు కోరుతున్నారు. అక్రమ నిల్వలు, పక్కరాష్ట్రాలకు తరలింపులు, మార్కెట్‌లో కృత్రిమ కొరత వంటి అంశాలపై దృష్టి పెట్టడంతో పాటు ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. లిలిధర ఉడుకుతోంది.. బియ్యం రేటు సామాన్యుడి వంటింటి బడ్జెట్‌ను కాల్చేస్తోంది!

## కేంద్రం తీరుపై మంత్రి పొన్నం ఫైర్

ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు, ఈసీ అక్రమాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేసే హక్కును కూడా కేంద్రం లాక్కుంటోందని ధ్వజమెత్తారు.
దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఈసీ వైఖరిని ఎండగడుతున్నా మోదీ సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఓటరు హక్కును కాపాడేందుకు 'దేశ్ బచావో.. ఓట్ బచావో' పేరిట పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## దేశంలోనే తొలి గ్రీన్‌ఫీల్డ్ కమ్యూనిటీ కిచెన్.. సూర్యాపేటలో శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో ఇదే తొలి గ్రీన్‌ఫీల్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రాజెక్టు అని తెలిపారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రూ.9.60 కోట్ల వ్యయంతో ఈ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు.
హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా కమ్యూనిటీ కిచెన్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం కేటాయించిన రూ.9.60 కోట్లతో పాటు అవసరమైతే మరిన్ని నిధులను కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.నియోజకవర్గ ప్రజలతో తమకు ఉన్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ.. తనకు, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి పిల్లలు లేరని, నియోజకవర్గ ప్రజలనే తమ పిల్లలుగా భావిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమకు అవకాశం కల్పించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం దేశ రాజకీయాలపై మంత్రి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

## ఈసీని బీజేపీ అనుబంధ సంస్థలా మార్చేశారు!

మొదటి పేజీ తరువాయి
**జనసముద్రం న్యూస్,కోహెడ అక్టోబర్ 6:**
**(కోహెడ ప్రసాదరావు)**



దేశంలో ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలా ఉండాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. అధికార బీజేపీకి అనుబంధ సంస్థలా మారిపోయిందని రాష్ట్ర రవాణా , బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం నకిరికొమ్ముల గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఒక్క అర్హులైన ఓటరు కూడా లిస్టు నుంచి గల్లంతు కాకూడదనే ఉద్దేశంతో సవరణలు జరిగేవని, కానీ ప్రస్తుతం కమిషన్ అధికారులు భయంతో, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటక, బీహార్, బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందే గెలుపు కోసం ఇలాంటి కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక రాజకీయ పార్టీకి అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
?గల్లీ గల్లీలో 'ఓట్ బచావో' పోరు..
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నేతలు స్పష్టం చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల ఓట్లను కాపాడేందుకు కాంగ్రెస్‌తో పాటు ప్రజాస్వామిక పార్టీలన్నీ ఏకమై దేశవ్యాప్తంగా గల్లీ గల్లీలో 'ఓట్ బచావో - దేశ్ బచావో' పేరిట ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల గొంతును వినకుండా కేవలం 'మన్ కీ బాత్' పేరుతో తమ మాటలే వినాలనే నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పౌర సమాజం, రాజకీయ పార్టీలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈసీ తీరు మారకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# "సూరారానికి దారి ఏదీ?.. అండర్‌పాస్ కోసం గ్రామస్థుల ఆందోళన"

**●శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థుల ధర్న**
**●గంటపాటు ఎన్‌హెచ్--563పై నిరసన.. హామీతో ఆందోళన విరమణ**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 6 (జనసముద్రం):**
జాతీయ రహదారి నిర్మాణం కారణంగా సూరారం గ్రామానికి సరైన రాకపోకల మార్గం లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామానికి శాశ్వత రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం గ్రామస్థులు ఎన్‌హెచ్--563 జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని సూరారం గ్రామానికి జాతీయ రహదారి నిర్మాణం అనంతరం రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి వెళ్లేందుకు అనువైన మార్గం లేకపోవడంతో నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లే ప్రజలు, రైతులు, పశుపోషకులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు గ్రామానికి చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

### పశుపోషకులకు తీవ్ర ఇబ్బందులు

సూరారం గ్రామంలో సుమారు 50 శాతం కుటుంబాలు గొల్లకుర్మ సామాజిక వర్గానికి చెందినవేనని గ్రామస్థులు తెలిపారు. ఈ కుటుంబాలు ప్రధానంగా గొర్రెలు, మేకలు, పశువులు, ఎడ్ల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నాయని చెప్పారు. గ్రామంలో వేల సంఖ్యలో గొర్రెలు, మేకలు, ఇతర పశువులు ఉన్నాయని, వాటిని ప్రతిరోజూ మేత కోసం పొలాలు, పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లాల్సి




ఉంటుందని వివరించారు.అయితే జాతీయ రహదారి నిర్మాణం తర్వాత సరైన మార్గం లేకపోవడంతో పశువులను మేతకు తీసుకెళ్లడం, తిరిగి గ్రామానికి తీసుకురావడం కష్టంగా మారిందన్నారు.రద్దీగా ఉండే జాతీయ రహదారిని దాటాల్సి రావడం వల్ల పశువులకు, పశుపోషకులకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల గ్రామానికి ప్రత్యేకంగా అండర్‌పాస్ నిర్మిస్తే ప్రజలకు, పశువులకు సురక్షితమైన రాకపోకల సౌకర్యం ఏర్పడుతుందని తెలిపారు.

### జాతీయ రహదారిపై గంటపాటు నిరసన

గ్రామానికి అండర్‌పాస్ ఏర్పాటు చేసి శాశ్వత రహదారి కల్పించాలనే డిమాండ్‌తో గ్రామస్థులు జాతీయ రహదారిపై వాహనాలను నిలిపివేసి సుమారు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా "సూరారం గ్రామానికి దారి కల్పించాలి.. అండర్‌పాస్ ఏర్పాటు చేయాలి" అంటూ నినాదాలు చేశారు.గ్రామస్థుల సమస్యను ప్రభుత్వం, జాతీయ రహదారుల శాఖ అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ధర్నా కారణంగా జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి సీఐ కె. శ్రీను, ఎస్ఐ నరసింహారావు, ఏఎస్ఐ శంకర్ పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ

జాతీయ రహదారిపై వాహనాలను నిలిపివేయడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐ శ్రీను గ్రామస్థులకు వివరించారు. అదే సమయంలో గ్రామస్థులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామానికి అండర్‌పాస్ లేదా అనువైన శాశ్వత రహదారి మార్గం కల్పించే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.
పోలీసుల హామీతో గ్రామస్థులు ధర్నాను విరమించి జాతీయ రహదారిపై నిలిపివేసిన వాహనాలను పక్కకు తరలించారు. అనంతరం వాహనాల రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి.సూరారం గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారుల శాఖ అధికారులు, సంబంధిత ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు కోరారు. గ్రామానికి సురక్షితమైన శాశ్వత రహదారి మార్గంతో పాటు పశువుల రాకపోకలకు అనుకూలంగా అండర్‌పాస్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్‌లో మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ నరసింహారావు, ఏఎస్ఐ శంకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై వారి కష్టాలు తెలుసుకున్న ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి

**●ఆటో డ్రైవర్‌కు ఇన్స్యూరెన్స్ సహాయం చేస్తానని భరోసా**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 6 (జనసముద్రం)**
ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకోవాలని పోలీసు అధికారులు చూపుతున్న చొరవ అభినందనీయంగా నిలుస్తోంది. మంగళవారం ముల్కనూరుకు వెళ్తున్న హనుమకొండ ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ముల్కనూరు రోడ్డులో ఉన్న ఓ కాఫీ సెంటర్‌లో కొద్దిసేపు ఆగి స్థానికులను ఆప్యాయంగా పలకరించారు.కాఫీ సెంటర్ యజమానిని దగ్గరకు పిలిచి హోటల్ నిర్వహణ, కుటుంబ పరిస్థితులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడ టీ తాగుతున్న



పలువురితో మాట్లాడి వారి వివరాలు తెలుసుకోవడంతో పాటు ప్రస్తుతం చేస్తున్న పని, చదువు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఇదే సమయంలో ఆటో నడుపుకుంటూ అక్కడికి వచ్చిన ఓ వ్యక్తిని ఏసీపీ పలకరించి అతడి జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. తాను ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నానని చెప్పడంతో అతడిని అభినందించి, తనవంతుగా ఇన్స్యూరెన్స్ చేయించేందుకు సహాయం చేస్తానని భరోసా ఇచ్చారు.ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా వాహన ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా గోలి రాజేశ్వర్ రావు, డాక్టర్ రమేష్, గొడిశాల కార్తీక్ తదితరులతో ఏసీపీ ఆప్యాయంగా మాట్లాడారు.ప్రజలతో పోలీసు అధికారులు స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా బయట తిరగకుండా తమ పనులు తాము చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని ఏసీపీ సూచించారు. అనంతరం ముల్కనూరుకు బయలుదేరారు.

# భీమారం సెక్టార్‌లో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం,

**●మంచిర్యాల జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,**

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 6, 2026:**
మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో మంగళవారం రోజున భీమారం మండల కేంద్రంలో నీ మత్స్య శాఖ భవనంలో 9 వ జాతీయ పోషణ మాసం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని మంచిర్యాల జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. సి డి పి ఓ సంకీర్తన , భీమారం సెక్టర్ సూపర్‌వైజర్ సుప్రీత, లతో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,



చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భీమారం డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, భీమారం ఉపసర్పంచ్ కోలా సత్తమ్మ, భోగి సునీత, పోషణ్ అభియాన్ డిసి రజిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీ పేస్ 2 మెయిన్ రోడ్లో చాయ్" షాప్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్న దొడ్ల వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 8**
కుకట్పల్లి 124 డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ పేస్ 2 మెయిన్ రోడ్లో ఆంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసుకున్న "దావా చాయ్" షాప్ ప్రారంభోత్సవ వేడుకకు ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై "ధాతు ఆయుర్వేదం" ఫౌండర్ గుమ్మడి



వెల్లి శ్రీనివాస్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించి దావా చాయ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 వనమూలికల మిశ్రమంతో ఈ దావా చాయ్ తయారు చేయబడుతుందని, ఈ చాయ్ తాగడం వల్ల బ్లడ్ ప్యూరిఫై అవుతుందని, అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తినీ పెంచుతుందని, మలబద్ధకం తగ్గిస్తుందని, అధిక బరువును కూడా కంట్రోల్ చేస్తుందని తెలిపారు. ఈ దావా చాయ్ ను చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా రోజుకు ఎన్నిసార్లు అయినా తాగవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజు గౌడ్, కొండారెడ్డి, సిహెచ్ భాస్కర్, ఈశ్వర్ రెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాస్, మహేష్. ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ చేయూత

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
ఆమనగల్లు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15వ వార్డుకు చెందిన సముద్రాల యాదమ్మ, ఏలే లక్ష్మీల నూతన ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తాలను మంగళవారం వార్డు కౌన్సిలర్ ఎంగలి భాగ్యమ్మ రఘు. అందజేశారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఇంటి నిర్మాణానికి సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఉప్పల వెంకటేష్ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**●ఎంఐఎం పార్టీ 3వ వార్డు కౌన్సిలర్ అలియా బేగం, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్**

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 6, 2026 :**
కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. రేషన్ దుకాణం నంబర్ 56 వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ 3వ వార్డు కౌన్సిలర్ అలియా బేగం, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు.
చాలాకాలంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు కార్డులు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో



ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం కార్డులు అందడంతో ఊరట లభించిందని వారు తెలిపారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ అలియా బేగం మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.
పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ, రేషన్ కార్డులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దామెర అంగన్వాడీలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం






**●అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు సత్కారం**
**●చిన్నారులకు అరటిపండ్ల పంపిణీ**

**ఎల్కతుర్తి, అక్టోబర్ 6 (జనసముద్రం)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా దామెర గ్రామంలో 'అంగన్ మిలాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు.బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దామెర అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను ఘనంగా సన్మానించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, సంరక్షణతో పాటు బాలల అభివృద్ధికి అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, బాలల ఆరోగ్యం, విద్యాభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, బాలల అభివృద్ధి తదితర అంశాలపై సిబ్బందితో చర్చించారు.సమాజంలోని వివిధ వర్గాలకు చెందిన సేవలను గుర్తించి గౌరవించడం, ప్రజలకు సేవా కార్యక్రమాలను చేరువ చేయడమే సేవా సంకల్ప్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చీదురాల వెంకటేష్, కార్యదర్శి చిర్ర శ్రీనివాస్, హింగే దేవరావు, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముషీకే వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, కూడుతడి రాజు, ఠాకూర్ శామ్ సింగ్, ఎడ్ల రగోతం రెడ్డి, మద్దె అనిల్, గొర్రె ప్రవీణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు నాంపల్లి మమత, రమ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వరి, పత్తి సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి, భీమారం మండలం వ్యవసాయ అధికారి ఏ. సుధాకర్,




**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6, 2026:**
భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న వరి, ప్రత్తి పంటలలో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ల నివారణకు భీమారం మండల వ్యవసాయ అధికారీ అత్తే సుధాకర్ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను సూచించారు.

**వరి పంట:**
పంటను ఆశిస్తున్నవి: కాండం తొలిచే పురుగు, ఆకుమడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరెడ్ 50% ఝజూ పౌడర్ 2గ్రాం /శ్రీఠవతీ లేదా క్లోరోతింప్రోల్ 60 ఎశ్రీ లేదా టెట్రానిలిప్రోలు 100 ఎశ్రీ ఎకరానికి 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసుకున్నట్టయితే వాటి నివారించవచ్చు.
అంతేకాకుండా వరిలో సుడిదోమ ఉధృతిని కూడా గుర్తించడం జరిగింది. దాని నివారణకు (పేక్సలాన్ )ట్రైఫ్లూమేజోఫైరిమ్ 94.4 గ్రాం లేదా డైనోటిఫూరాన్ 100 గ్రాం లేదా పైమెట్రోజైన్ 50%ఔ 120 గ్రాం లేదా (పైమెట్రోజైన్ 45% ం డైనోటిఫూరాన్ 15 %ఔ+) 133 గ్రాం ఎకరానికి పొలంలో నీళ్లు తీసివేసి తూర్పు పడమరగా పాయలు తీసి మొదళ్ల పైన పడేవిధంగా పొద్దున సమయంలో గానీ లేదా సాయంత్ర సమయంలో పిచికారి చేసినట్లయితే మంచి ఫలితం ఉంటుంది

**ప్రత్తి పంట:**
పంటను ఆశిస్తున్నవి: తెల్లదోమ, పచ్చ దోమ మరియు రసం పిలిచే పురుగుల నివారణకు చీఠవఅజూఎత్మిఎ 25%ఔ 120 గ్రామ్స్ ఎకరానికి లేదా
ుశీశ్రీఎటవఅజూఎత్మిు 15%జుజ 200 ఎశ్రీ లేదా (డైఫ్ఎంతురాన్48%ం డైనోట్ ఫూరాన్ 8% )ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి, అని రైతులకు సూచించారు

# మంగళపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం




**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మౌనిక హాజరై తల్లులకు మన "అంగన్వాడి ..మన బాధ్యత" అనే అంశంపై అవగాహన కల్పించారు. సమతుల ఆహారం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం గర్భిణీలు, పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం, బాలల సంరక్షణ పూర్వ ప్రాథమిక విద్యపై తల్లులకు వివరించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఉపయోగపడే1000 రోజులు అత్యంత కీలకమని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పి. పద్మ, ఎస్. అనిత,టి.పద్మ, సహాయకులు కే.లక్ష్మమ్మ, పి. వరమ్మ, చిన్నారులు, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఇంజంక్షన్ ఉన్నా.. పట్టా మార్పు ఎలా...?

**-1954లో కొనుగోలు.. రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదు**
**-1960లో పొగాకు బేరన్ల నిర్మాణానికి పంచాయతీ అనుమతి.**
**-2018లో కోర్టు వివాదం.. తాత్కాలిక ఇంజంక్షన్ ఉన్నా పట్టా మార్పులపై ప్రశ్నలు.**
**- అప్పటి ఎమ్మార్వో ఎలాంటి ఆధారాలతో పట్టా మార్చారు..?**
**- ఇళ్లున్న స్థలానికి వ్యవసాయ పట్టా ఎలా..సమగ్ర విచారణకు డిమాండ్...?**

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 6.

దుగినేపల్లి గ్రామంలోని ఓ భూ వ్యవహారం రోజురోజుకూ పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. దశాబ్దాల క్రితమే కొనుగోలు చేసినట్లు కోర్టులో దాఖలైన పత్రాల్లో పేర్కొన్న భూమి.. రెవెన్యూ రికార్డుల్లో పాత యజమాని పేరు నమోదైనట్లు ఉన్నప్పటికీ, అనంతరం అదే భూమికి సంబంధించి పట్టా మార్పులు ఎలా జరిగాయన్నది చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా 2018లోనే ఈ భూమిపై న్యాయస్థానంలో వివాదం ఏర్పడి, పిటిషనర్‌కు అనుకూలంగా తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులు ఉన్నట్లు కోర్టు పత్రాలు సూచిస్తున్న నేపథ్యంలో.. ఆ తర్వాత చోటుచేసుకున్న రెవెన్యూ రికార్డుల మార్పులపై సమగ్ర విచారణ అవసరమని స్థానికులు కోరుతున్నారు.

- 1954లోనే భూమి కొనుగోలు :

భద్రాచలం సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టుకు సంబంధించిన ఐ. ఏ. నెంబర్.146/2018, ఓ.ఎస్. నెంబర్.156/2018 పత్రాల్లోని వివరాల ప్రకారం.. కందిమల్ల బుచ్చి లింగయ్య దాఖలు చేసిన కేసులో, ఆయన తండ్రి కందిమల్ల మాణిక్యం 1954లో సుంకర మునెయ్య నుంచి సదరు భూమిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు అనంతరం కందిమల్ల మాణిక్యం పేరు రెవెన్యూ రికార్డుల్లో స్వాధీనం/అనుభవదారు కాలమ్‌లో నమోదైనట్లు కూడా కోర్టు పత్రంలో ప్రస్తావన ఉంది.

- ఆ స్థలంలో ఇల్లులు.. మల్లన్న ఆలయం కూడా ఉంది :

భూమిని కొనుగోలు చేసిన అనంతరం కందిమల్ల మాణిక్యం ఆ స్థలంలో నివాసం ఏర్పరచుకున్నట్లు కోర్టు పిటిషన్‌లో వివరాలు ఉన్నాయి. హెచ్.నెం.1-6తో ఇల్లు నిర్మించుకోవడంతో పాటు అదే స్థలంలో మల్లన్న స్వామి ఆలయం, పశువుల కొట్టం ఉన్నట్లు పత్రాల్లో పేర్కొన్నారు. 1960లో పొగాకు బేరన్లకు పంచాయతీ





అనుమతి..1960లో కందిమల్ల మాణిక్యం దుగినేపల్లి గ్రామ సర్పంచ్‌కు దరఖాస్తు చేయగా, రెండు పొగాకు బేరన్లు నిర్మించేందుకు గ్రామపంచాయతీ అనుమతి ఇచ్చినట్లు కోర్టు పత్రాల్లో పేర్కొన్నారు. దీంతో ఆ భూమి వినియోగానికి సంబంధించిన పాత చరిత్రను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

- 2018లో కోర్టు వివాదం.. ఇంజంక్షన్ ఉత్తర్వులు :

ఈ భూమికి సంబంధించి 2018లో కేసు నమోదైనట్లు కోర్టు పత్రాలు చూపుతున్నాయి. దానికి అనుబంధంగా దాఖలైన 146/2018లో పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం తాత్కాలిక ఇంజంక్షన్ మంజూరు చేసినట్లు పత్రాల్లో ఉంది. దీంతో న్యాయస్థానం పరిధిలో ఉన్న భూమికి సంబంధించి అనంతర కాలంలో రెవెన్యూ రికార్డుల్లో మార్పులు జరిగి ఉంటే.. ఆ సమయంలో కోర్టు ఉత్తర్వులను అధికారులు పరిశీలించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### - అప్పటి ఎమ్మార్వో ఎలాంటి ఆధారాలతో పట్టా మార్చారు..?

ఈ వ్యవహారంలో అప్పట్లో విధులు నిర్వహించిన మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) పాత్రపైనా స్పష్టత అవసరమని స్థానికులు కోరుతున్నారు. పాత రికార్డుల్లో ఒకరి పేరు కొనసాగుతున్న భూమికి అనంతరం పట్టా మార్పు జరిగితే.. ఆ మార్పుకు దరఖాస్తు ఎవరు చేశారు? ఏ పత్రాలను ఆధారంగా సమర్పించారు? పాత రెవెన్యూ రికార్డులను పరిశీలించారా? భూమి వాస్తవ పరిస్థితిపై క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారా? కోర్టులో వివాదం ఉన్న విషయం అధికారుల దృష్టికి వచ్చిందా? అన్న అంశాలు తేలాల్సి ఉంది.

### - పట్టా మార్పునకు సంబంధించి అప్పటి ఎమ్మార్వో ఏ ఉత్తర్వులు జారీ చేశారు...?

ఆ ఉత్తర్వులకు సంబంధించిన ఫైల్ నోట్, విచారణ నివేదిక, నోటీసులు, సంబంధిత పత్రాలు ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయంలో ఉన్నాయా? అన్నదీ అధికారులు వెల్లడించాలని పిటిషనర్ కోరుతున్నారు. కేవలం రికార్డుల్లో పేరు మారినంత మాత్రాన ఆ మార్పు వెనుక ఉన్న పూర్తి ప్రక్రియ స్పష్టమయ్యేది కాదని, సంబంధిత ఫైళ్లను బయటకు తీసి పరిశీలిస్తేనే వాస్తవాలు తెలుతాయని ఆయన అంటున్నారు.

-పాత పట్టాదారులు.. కొత్త పేర్ల మధ్య సంబంధం ఏమిటి..?

పాత యజమానుల పేర్లు, అనంతరం రికార్డుల్లో నమోదైన వ్యక్తుల పేర్లలో ఒకే ఇంటిపేరు కనిపిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే కేవలం ఇంటిపేరు ఒకటిగా ఉన్నంత మాత్రాన కుటుంబ లేదా వారసత్వ సంబంధం నిర్ధారణ కాదని వారు అంటున్నారు. పాత యజమానులకు, ప్రస్తుత పట్టాదారులకు నిజంగా వారసత్వ సంబంధం ఉందా? ఉంటే దానికి సంబంధించిన వారసత్వ పత్రాలు, కుటుంబ వివరాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు ఏమిటి? అన్నది అధికారికంగా తేల్చాల్సి ఉంది.

- సర్వే నంబరుపైనా స్పష్టత అవసరం..!

ఈ భూమికి సంబంధించి సర్వే నంబర్ విషయంలోనూ స్పష్టత అవసరమని స్థానికులు చెబుతున్నారు. రికార్డుల్లో ఏదైనా మార్పు లేదా తప్పిదం జరిగిందా? అన్నది సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది.పట్టా మార్పు కోసం సమర్పించిన దరఖాస్తు, దానికి జత చేసిన ఆధారాలు, అప్పటి ఎమ్మార్వో చేసిన విచారణ, సంబంధిత అధికారుల నివేదికలు, జారీ చేసిన ఉత్తర్వులు, పాత రెవెన్యూ రికార్డులు అన్నింటినీ పరిశీలించాలని బాధ్యులు కోరుతున్నారు. ముఖ్యంగా కోర్టు వివాదం కొనసాగుతున్న సమయంలో లేదా అనంతరం పట్టా మార్పు జరిగి ఉంటే.. న్యాయస్థానం ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్నారా? అనే అంశాన్ని కూడా విచారణలో భాగంగా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.రికార్డులు పరిశీలించి వాస్తవాలు తేల్చాలి.. 1954 నాటి కొనుగోలు పత్రం నుంచి ప్రస్తుత రెవెన్యూ రికార్డుల వరకు, పాత పట్టా/అనుభవదారు వివరాలు, 1960లో పంచాయతీ ఇచ్చిన అనుమతి, భూమి వర్గీకరణ, 2018 కోర్టు కేసు, తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వులు, అనంతరం జరిగిన పట్టా మార్పులకు సంబంధించిన ఫైళ్లను సమగ్రంగా పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు.

- అప్పటి ఎమ్మార్వో ఎలాంటి ఆధారాలతో పట్టా మార్పు చేశారు...?

ఆ సమయంలో ఎలాంటి విచారణ జరిగింది? పాత రికార్డులను పరిశీలించారా? కోర్టు కేసు వివరాలు తెలుసా? అన్న ప్రశ్నలకు అధికారిక రికార్డుల ఆధారంగా సమాధానం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పాత రికార్డుల నుంచి ప్రస్తుత పట్టాల వరకు సమగ్ర విచారణ చేపట్టి, పట్టా మార్పు ప్రక్రియలో నిబంధనలు పాటించారా లేదా అన్నది తేల్చాలని సంబంధించిన బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్ గారు

జానసముద్రం న్యూస్ కుకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 8

హైదరాబాద్మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికలు--2027 నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నల్లగండ్ల గ్రామంలో "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి" లివి. జగదీశ్వర్ గౌడ్ గారి కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో




"కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి" లిసామ రామమోహన్ రెడ్డిలితో పలువురు నియోజకవర్గ నాయకులతో కలిసి "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" లిపట్వారీ శశిధర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ, ఓటరు నమోదు, ఓటింగ్ విధానం, ఓటు హక్కు వినియోగించుకునే విధానం తదితర అంశాలపై అవగాహన గురించి,అలాగే పట్టభద్రుల సమస్యలు, యువతకు సంబంధించిన అంశాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విషయాలపై నాయకులతో చర్చించారు. ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, పట్టభద్ర ఓటర్లు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరంపై కార్యక్రమంలో చర్చ జరిగింది. కార్యక్రమం అనంతరం జగదీశ్వర్ గౌడ్ ని మరియు సామ రామమోహన్ రెడ్డి ని శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు..

## ఇళ్లకు ఉన్న తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న

దొంగ పట్టివేత, జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6, 2026:

మంచిర్యాల జిల్లాలో ఇటీవల కాలంలో ఇళ్లకు ఉన్న తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న సబ్బని లక్ష్మీనారాయణ, (చింటూ) వయస్సు 27 సంవత్సరాలు, కాంట్రాక్టర్ బస్తి, (బెల్లంపల్లి) అనే నిందితుడని కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించడం జరిగిందని జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, జైపూర్ పోలీస్ స్టేషన్లో



ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు, ఈ సందర్భంగా జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్, మాట్లాడుతూ బెల్లంపల్లికి చెందిన సబ్బని లక్ష్మీనారాయణ, తన స్నేహితుడు మహమ్మద్ మగ్దూం, తో కలసి జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో సెప్టెంబర్ 28వ తేదీన, రెండు ఇళ్ల తాళాలు పగలగొట్టి నగదు, బంగారం, వెండి, ఆభరణాలు దొంగలించినట్టు అంగీకరించినట్టు, ఇందారం ఘటనలో దొంగలించిన నగదు, ఆభరణాలను ఇద్దరూ చెరిసగం పంచుకున్నట్టు, అదేవిధంగా నిందితుడు సబ్బని లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి రైల్వే రడగంబాల, బస్తీలో జనవరి 16న, గాంధీనగర్లో జూలై 9న, ఇందారం గ్రామంలో సెప్టెంబర్ 24న, ఇళ్లకు తాళాలు పగలగొట్టి నగదు, వెండి వస్తువులు, లాప్టాప్, సెల్ ఫోన్ తదితర వస్తువులు దొంగలించినట్టు విచారణలో వెల్లడించాడని, నిందితుడి వద్ద నుండి సుమారు రెండు తులాల వెండి కాళ్ళ పట్టీలు, రూపాయలు 3000 నగదు స్వాధీనం చేసుకున్నట్టు, గతంలో నిందితుడి సహచరుడైన మహమ్మ ద్ మగ్దూంను, అరెస్టు చేసి అతని వద్ద నుంచి దొంగలించిన బంగారం, వెండి ఆభరణాలు, పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు, నిందితుడిపై కేసుల నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, ప్రజలు తాళాలు వేసి ఇళ్లను వదిలి వెళ్లే సమయంలో విలువైన వస్తువులు, నగదును, ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకం.

- **సిఈసి కేంద్రం ఎన్నికల కమిషన్ గ్యానేష్ కుమార్ రాజీనామా చేయాలి**
- **కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

ఏఐసీసీ ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముందు గ్యానేష్ కుమార్ రాజీనామా చేయాలనీ డిమాండ్ తో అఖిల పక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్, సిపిఎం సిపిఐ, జనసమితి ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పారిజాత నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో షాద్ నగర్ ఎమ్మెలె వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెలె మల్ రెడ్డి రంగా రెడ్డి గారితో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ

అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించబడాలి.



ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. అని అన్నారు సిఈసి. ఎన్నికల కమిషన్ గ్యానేష్ కుమార్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం చెప్పినట్టు విని బీజేపీ వారి కోసం అర్హులైన వారి ఓట్లు తీసివేస్తున్నారని ముఖ్యంగా ఫార్మ్ 6 చాలా లోపాలు ఉన్నాయని ఫార్మ్ 7 వారి స్వలాభం కోసం వాడుతున్నారని ూx= లో అవకతవకలకు పాల్పడిన గ్యానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ ఎన్నికల కమిషన్ నిస్పక్ష పాతంగా వ్యవహారించాలని అయన కోరారు ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగిపోకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఓటర్ల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాం. అని అయన అన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు మా ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్ డిసిసి ప్రధాన కార్యదర్శి చేగూరు వెంకటేష్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి రఘు రాములు జిల్లా నాయకులు బిచ్చ నాయక్ ఆమనగల్ మండల పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి టౌన్ అధ్యక్షులు అవ్వారి శివలింగం కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి అనిత విజయ్ శ్రీశైలం నరసింహ రెడ్డి రేణు రెడ్డి మహేష్ సీత పెద్దయ్య రాజేందర్ శివ గౌడ్ గోవర్ధన్ సురేష్ జగన్ గౌడ్ రఘుపతి చంద్రు నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పేద చిన్నారులకు ఆహారం అందించిన నాంపల్లి రాజన్న సైన్యం

జన సముద్రం న్యూస్
। నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 6:

నాంపల్లి రాజన్న సైన్యం ఆధ్వర్యంలో పేద నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఆహారం అందించే సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆర్జే ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు ఆహారాన్ని అందించి వారి ఆకలి తీర్చేందుకు తమ వంతు మానవతా సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన చిన్నారులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా పేదరికం కారణంగా చిన్నారులకు సరైన సమయంలో పోషకాహారం అందని పరిస్థితులు ఉంటున్నాయని అలాంటి చిన్నారులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.చిన్నారులకు ఒక పూట ఆహారం అందించడం ద్వారా వారి ఆకలి తీర్చడంతో పాటు వారి ముఖాల్లో చిరునవ్వు తీసుకురావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని






అన్నారు.చిన్నారుల భవిష్యత్తు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత మేరకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. పేద చిన్నారులకు ఆహారం విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాల్లో సహాయం అందించేందుకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.పేద కుటుంబాల్లోని చిన్నారులకు అండగా నిలిచి, వారికి భరోసా కల్పించేందుకు నాంపల్లి రాజన్న సైన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.సేవే లక్ష్యంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని నాంపల్లి రాజన్న సైన్యం సభ్యులు తెలిపారు.సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి పేద చిన్నారులకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.ఆకలితో ఉన్న చిన్నారికి ఒక పూట భోజనం అందించడం ద్వారా వారి కష్టాల్లో కొంతైనా ఉపశమనం కలిగించడం గొప్ప మానవతా సేవ అని ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.నాంపల్లి రాజన్న సైన్యం ఆర్జే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

# దేవరకొండలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

జన సముద్రం న్యూస్ । నల్లగొండ। దేవరకొండ అక్టోబర్ 6:

నల్గొండ జిల్లా దేవరకొండ మండలంలోని మద మదక గేటు వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

పోలేపల్లి గ్రామానికి చెందిన నోముల కోటి దేవరకొండ వైపు వెళ్తుండగా ఎదురుగా యద అంజయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం రావడంతో రెండు బైకులు బలంగా





ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం. బైకులపై ఉన్న కావటి అనిల్ యదా వాణికి గాయాలయ్యాయి. గాయపడిన వారిని స్థానికులు, పోలీసులు చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది

## విద్యార్థినికి " తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా" చేయూత.

పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 06.

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి విద్యా, క్రీడా అభివృద్ధికి అండగా నిలుస్తున్న తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సంస్థకు పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి విజయాలను ప్రశంసించడంలో తెలుగు సొసైటీ అమెరికా ఎల్లప్పుడు తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ నెల 4న ఖమ్మం జిల్లాస్థాయిలో నిర్వహించిన 17 ఏళ్లలోపు బాలికల క్రికెట్ పోటీల్లో పినపాక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన కోన. ప్రతికా చౌదరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని, ఆమె క్రీడా ప్రతిభను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో తెలుగు





సొసైటీ ఆఫ్ అమెరికా సంస్థ రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించిందని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను గుర్తించి క్రీడా దుస్తులు, ఆర్థిక సహాయం, అభినందనలు, ప్రోత్సాహం అందిస్తున్న సంస్థ సేవలు అభినందనీయమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకిగా మారకుండా సంస్థ అందిస్తున్న సహకారం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తున్న తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా సంస్థ నిర్వాహకులు, దాతలు, కలివేటి రమణ దంపతులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మరింత మంది ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారి విద్యా, క్రీడా ప్రస్థానానికి సంస్థ అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# పల్లె ప్రకృతి వనం.. పాములకు నిలయం!

**●అడవిని తలపిస్తున్న వనం.. విషసర్పాల సంచారంతో ప్రజలు, విద్యార్థుల్లో భయాందోళన**

**●శుభ్రత పనులు చేపడతామన్న పంచాయతీ కార్యదర్శి**

**చింతపల్లి, అక్టోబర్ 06 (జన సముద్రం న్యూస్):**





చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రస్తుతం నిర్వహణ లోపంతో అడవిని తలపిస్తోంది. వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ వనంలో చెట్లు, పొదలు ఏపుగా పెరిగిపోవడంతో పాటు గాలి, వానలకు విరిగిపడిన కొమ్మలు, చెత్తాచెదారం, పాత రాళ్ల కుప్పలు పేరుకుపోయాయి. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారి విషసర్పాలకు ఆవాసంగా మారుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పల్లె ప్రకృతి వనం చుట్టుపక్కల ఉన్న నివాస ప్రాంతాలతో పాటు పాఠశాల పరిసరాల్లోకి కూడా పాములు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతంలోనే పాముల సంచారం పెరగడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవడం వల్ల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారిందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.పల్లె ప్రకృతి వనాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఏపుగా పెరిగిన పొదలు, పిచ్చిమొక్కలు తొలగించాలని, చెత్తాచెదారం, విరిగిన కొమ్మలు, పాత రాళ్ల కుప్పలను తొలగించి పాములు, ఇతర విషపురుగులకు ఆవాసంగా మారకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే పాఠశాల పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

శుభ్రత పనులు చేపడతాం: పంచాయతీ కార్యదర్శి

ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళీమోహన్‌ను వివరణ కోరగా, గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు బుధవారం నుంచి పల్లె ప్రకృతి వనంలో ప్రత్యేక శుభ్రత పనులు చేపడతామని తెలిపారు. వనంలోని పొదలు, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, విరిగిన కొమ్మలు, పాత రాళ్ల కుప్పలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చుతామని చెప్పారు.అదేవిధంగా రాత్రి వేళల్లో పాముల సంచారం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున గ్రామంలోని అన్ని వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, విద్యార్థుల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పల్లె ప్రకృతి వనం పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముడిగ వెంకటయ్య, దేవాలయ చైర్మన్ అల్వాల జంగయ్య గౌడ్, డైరెక్టర్ కడారి జంగయ్య, మద్దెల కృష్ణ గౌడ్, వీరమల్ల శంకర్ గౌడ్, ముడిగ లక్ష్మయ్య, పడకంటి శివ, సురికి శంకర్, సురిగి రాజు, అల్వాల జంగయ్య, కడారి వెంకటయ్య, సందుపట్ల రాజేష్ సాగర్, ముద్దం యాదయ్య, ఆగపల్లి మహేష్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6, 2026:**





జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ (గ్రాజువారీ) పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, ఆసిఫాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి వాజిద్ , ఆసిఫాబాద్ పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి కరుణాకర్,ఎఫ్.సి.ఐ. అధికారి సుఖీష్ , సంబంధిత అధికారులతో కలిసి యాప్ వినియోగం, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎఫ్.సి.ఐ. అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, నిర్ణీత మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన, చదును ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, గోనె సంచులను భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, మరుగుదొడ్లు, విద్యుత్, టేబుళ్లు, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు తదితర సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 2 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో లేని చోట ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని, రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పుడు తేమ శాతం 17 శాతానికి మించి ఉంటే, ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాత తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ నకలు ప్రతులను తీసుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసే ముందు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పి.సి.ఎస్.ఎ.పి. యాప్‌లోని 16 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ధాన్యానికి సంబంధించిన ఖచ్చితమైన ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి

**--గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా 2,197 ఎకరాలకు సాగునీరు**

**---పల్లె పల్లెకు పొన్నం అన్న కార్యక్రమంలోమంత్రి పొన్నం ప్రభాకర్**

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్6:**

**(కోహెడ ప్రసాదరావు)**



ఆయిల్ ఫామ్ పంటలతో రైతులు అధిక లాభాలను గడించవచ్చునని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

'పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లెపల్లెలో ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోనిమైసంపల్లి, చంచల్ చర్లపల్లి, కాచాపూర్ గ్రామంలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

2007 నుంచి చిరకాల స్వప్నంగా కొనసాగుతున్న గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తయి త్వరలో నీరు అందుబాటులోకి రానుందని మంత్రి తెలిపారు. సముద్రాల, మైసంపల్లి గ్రామాలను కలుపుతూ 138 మంది రైతులకు కాలువల కోసం పరిహారం/నిధులు అందించామని చెప్పారు. ఈ రెండు గ్రామాల పరిధిలోని 2,197 ఎకరాలకు సాగునీరు అందనుందని వెల్లడించారు.ఆయిల్‌పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలుపనిచ్చారు.రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. పంట వేసిన మూడో సంవత్సరం నుంచి ఎకరాకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. సుమారు 30 సంవత్సరాల వరకు దిగుబడి పొందే ఈ పంటకు దొంగలు, కోతుల బెడద తక్కువగా ఉంటుందని, అధికంగా నీరు అవసరం ఉండదని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

గ్రామంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టేలా ఇంటికి ఇంకుడు గుంతలు, పంట కుంటలు, గ్రామ కుంటలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులను మంత్రి ఆదేశించారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు ఆయన వెల్లడించారు.

మైసంపల్లి గ్రామంలో 13 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరికొన్ని ఇళ్లను త్వరలో మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. కొత్తగా దాదాపు 300కు పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి, వాటి ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

298 మందికి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 226 మంది రైతులకు రుణమాఫీ, 664 మంది లబ్ధిదారులకు రైతు భరోసా అందిస్తున్నామని తెలిపారు. వివిధ అభివృద్ధి పనుల కింద దాదాపు రూ.388.49 లక్షల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. అలాగే 483 మందికి 8.64 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

గ్రామంలో జరిగే ప్రతి ఫంక్షన్‌లో స్టీల్ ప్లేట్లను మాత్రమే వినియోగించేలా చూడాలని మంత్రి సూచించారు. ఫంక్షన్లలో ప్లాస్టిక్ ప్లేట్లను ఉపయోగిస్తే కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహిస్తే గ్రామ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ.8.5 కోట్లతో 9.5 కి.మీ. రహదారి

మైసంపల్లి గ్రామానికి వాటర్ ప్లాంట్, ఓపెన్ జిమ్ మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఐకేపీ సెంటర్ నుంచి కోహెడ, సీసీ పల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ 9.5 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.8.5 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. త్వరలో రోడ్డు పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

అలాగే కాచాపూర్ నుంచి పందిళ్ల వరకు బ్రిడ్జి, బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లతో టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఆర్టీసీ బస్సు లో ఇరువురి మహిళల మధ్య ఘర్షణ

**అరగంట పాటు నిలిచిన బస్**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, అక్టోబర్ 6;**



ఆర్టీసీ బస్ లో ఇద్దరు మహిళల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట కి చెందిన(ఏంటి 07 జెడ్ 0196) ఆర్టీసీ బస్సు గుంటూరు వెళ్తున్న సమయంలో ప్రయాణీకులతో కిక్కిరిసి పోయింది. ఈ క్రమంలో ఇరువురి మహిళల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో బస్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మార్గమధ్యలోని వంకాయలపాడు సెంటర్ వద్ద బస్ ని ఆపి, ఇద్దరూ వాగ్వాదానికి దిగారు. దీంతో బస్ అరగంటసేపు అక్కడే నిలిచిపోయింది. చివరికి తోటి ప్రయాణికులు జోక్యం చేసుకొని ఇద్దరినీ సముదాయించడంతో పరిస్థితి సద్దుమణిగి బస్ తిరిగి గుంటూరు వైపు బయలుదేరింది.

## అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేయాలి,





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6, 2026:**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి బన్సీలాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీర్ అధికారి రవీందర్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ తిరుపతి, ఎ.పి.డి. మోహన్ లతో కలిసి వి బి జి రామ్ జి, ఇందిరమ్మ ఇళ్లు, ఇంకుడు గుంతలు, పారిశుధ్యం, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు, ఇంటి పన్నుల వసూళ్లు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) పి. చంద్రయ్య, మాట్లాడుతూ

వి బి జి రామ్ జి పథకం క్రింద జిల్లాలో అసంపూర్తిగా ఉన్న గ్రామ పంచాయతీ, వి.ఓ., అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మాణం పూర్తైన ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఐ.హెచ్.హెచ్.ఎల్. చెల్లింపులు పూర్తయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాకు మంజూరైన 5.50 కోట్ల రూపాయల నిధులను మెటీరియల్ కాంపోనెంట్ క్రింద వినియోగించి, సంబంధిత భవనాల నిర్మాణ వ్యయాన్ని నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 2 బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, జిల్లాలో ఇప్పటికే మంజూరైన 3 వేల 150 ఇంకుడు గుంతలకు మార్కింగ్ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని, మిగిలిన ఇంకుడు గుంతలకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, పండుగలు నిర్వహించే ప్రాంతాలలో ముళ్ల పొదలు, చెట్లు తదితర అవరోధాలు ఉంటే సంబంధిత మండల పంచాయతీ అధికారులు వాటిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, హౌసింగ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా నాటికి రెండు పడకగదుల ఇండ్ల అప్పగింతకు చర్యలు,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6, 2026:**



జిల్లాలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయాలను ఈ దసరా నాటికి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, మందమర్రి మున్సిపాలిటీల పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల గృహ సముదాయాలను గృహ నిర్మాణ శాఖ పి.డి., డి.ఈ., ఎ.ఈ. లతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ సముదాయాలలో పెండింగ్ పనులు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ దసరా నాటికి రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి, లబ్ధిదారులకు గృహాల అప్పగింతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు దసరా నాటికి గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, తహసిల్దార్, క్యాతన్‌పల్లిలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్, మందమర్రిలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ కుసుమ హరినాథ్ బాబా ఆస్తులు కాపాడండి.






**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

సుమారు 100 సంవత్సరాలకు పూర్వం హరినాథ్ బాబా భక్తులు పోలిశెట్టి రామదాసు గారు భద్రాచలంలో అనేక వ్య యప్రయాసల కు ఓర్చి కుసుమహర్నాద్ బాబా దేవాలయం నిర్మించారు.

ఆలయానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో సుమారు 300 ఎకరాలకు పైగా విలువైన భూములు ఉన్నాయి. భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ ఆఫీస్ సమీపంలో సుమారు 10 కోట్ల రూపాయల విలువ చేసే ఇంటి స్థలాలు ఆక్రమణకు గురయినాయి.

ఈ ఆక్రమణ విషయంలో జరిగిన వివాదాలు ఉన్నత న్యాయస్థానాల దృష్టికి వెళ్లడం జరిగింది.

న్యాయస్థానా ల లోకుసుమ హరినాథ్ బాబా దేవాలయానికి అనుకూలంగా తీర్పులు రావడం కూడా జరిగింది. అలాగే భద్రాచలం పట్టణంలో డాక్టర్ సుబ్బరాజు ఆసుపత్రి సమీపంలో సుమారు ఒక కోటి రూపాయలు విలువ చేసే ఇంటి స్థలం హరినాథ్ బాబా దేవస్థానం నకు ఉన్నది.

ఈ స్థలం వద్ద గతంలో ట్రస్ట్ బోర్డు వారు ఆక్రమణకు గురి కాకుండా హెచ్చరిక బోర్డులు కూడా పెట్టించడం జరిగింది.

ఈ కారణంగా ఈ విలువైన భూమి దేవస్థానం స్వాధీనంలోనే ఉన్నది. ఈమధ్య దేవాలయఅధికారుల అశ్రద్ధ మరియు ఆమ్యామ్యాల ఆశతో సుమారు 7 సెంట్ల విలువైన ఈ స్థలం ఆక్రమణకు గురి అయినది.

ఆక్రమణ చేసిన వా రే విలువైన ఈ స్థలం బాబా గారికి చెందిన దే అని, ఇంతకాలం మేము కాపాడుతున్నందునఈ స్థలం విక్రయించేటట్లయితే మాకే విక్రయించాలని బాబా గారి స్థలాన్ని తమ స్వాధీనంలో ఉంచుకున్న వారే తమ స్వదుస్తూ రితో గతంలోనే దేవస్థానం వారికి లేక కూడా ఇచ్చి ఉన్నారు.

అయినప్పటికీ అధికారులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం విలువైన దేవస్థానం భూమి అన్యాక్రాంతం అవుతుంటే మీనమేషాలు లెక్కిస్తూ విలువైన స్థలాన్ని కాపాడే ప్రయత్నం చేయడం లేదు.

అలాగే బస్టాండ్ వెనుక పిల్లల పార్కు సమీపంలో కు సుమ హరినాథ్ బాబా దేవస్థానానికి విలువైన భూములు అన్యాక్రాంతమైఉన్నాయి.

ఈవిషయంలో స్థానిక సబ్ కలెక్టర్ గారు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని విలువైన ఏడు 7 సెం ట్ల స్థలాన్ని, ఐటీడీఏ ఆఫీసుకు సమీపంలో ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను కాపాడాలని భక్తులు కోరుతున్నారు.

# కోకిలవాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, కోకిలవాయి మఠం గిరిజమణి మెమోరియల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాలు

- టెన్త్ ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి సత్కారం
- నవంబర్ 10లోగా ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు అందజేయాలి

**హనుమకొండ అక్టోబర్ 6 (జనసముద్రం):**

హనుమకొండ,ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన వీరశైవ జంగమ, లింగబలిజ కులాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గత కొన్నేళ్లుగా ఈ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు పురస్కారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, 2026 మార్చి--ఏప్రిల్లో నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ ఏడాది కూడా పురస్కారాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ పురస్కారాలను కోకిలవాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, కోకిలవాయి మఠం గిరిజమణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభావంతులను ప్రోత్సహించడం, ఉన్నత విద్యను కొనసాగించేందుకు తోడ్పడటమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.నవంబర్ 10లోగా వివరాలు అందజేయాలి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వీరశైవ జంగమ, లింగబలిజ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ధ్రువపత్రం జిరాక్స్ కాపీతో పాటు కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను సమర్పించాలని కోరారు.అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత ధ్రువపత్రాలను 2026 నవంబర్ 10లోగా కింది ప్రతినిధులకు పంపించాలని సూచించారు.కె. సదాశివమూర్తి 9966278369,పి. సదాశివ్ 9618899636,ధర్మ ప్రకాష్ 9989732423

మరిన్ని వివరాల కోసం కె. సురేష్ బాబు 9989842782 నంబర్లో సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

# గురజాలలో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ ల పై జరిగిన దాడి పై స్పందించిన డిపో మేనేజర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 6;**



రెండు రోజుల క్రితం గురజాల లో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లపై జరిగిన దాడి పై మాచర్ల డిపో మేనేజర్ సుచరిత మేడమ్ స్పందిస్తూ.. ఈరోజుల్లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ప్రతి దానికి కంప్లైంట్ లేకుండా ఇలా ఆర్టీసీ వారిపై దాడులు చేయడం అనేది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రయాణీకులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారు (డ్రైవర్, కండక్టర్ లు) కూడా మన లాంటి వారేనని గ్రహించి ప్రయాణీకులు సంయవనం పాటించాలని కోరారు.

# శ్రీ దత్త సాయి మందిరంలో ఘనంగా జరిగిన సంపూర్ణ భగవద్గీత పారాయణం

**మొగల్తూరు అక్టోబర్ 6 జనసముద్రం ప్రతినిధి**



మండల కేంద్రమైన మొగల్తూరు శ్రీ దత్తసాయి మందిరం నందు జయ గురుదత్త శ్రీ గురుదత్త అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చితానంద స్వామి వారి మరియు శ్రీ దత్త తీర్థ స్వామి వారి ఆశీస్సులతో సంపూర్ణ భగవద్గీత పారాయణం మంగళవారం నిర్వహించారు. మొగల్తూరు గ్రామానికి చెందిన సుమారుగా 50 మంది భక్తులు పాల్గొని లోక కళ్యాణ్ అర్థం కోటి భగవద్గీత పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంపూర్ణ భగవద్గీత పారాయణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. మొగల్తూరు గ్రామం చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి వచ్చి తిలకించి అన్న ప్రసాదం స్వీకరించారు. మొగల్తూరు శ్రీ దత్త సాయి మందిరం నిర్వాహకులు శెట్టి మోహనరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే వరకు పోరాటం టైరు గుర్తు పై అమూల్యమైన ఓటు వెయ్యండి టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి.**



హుజూర్నగర్లో మిర్యాలగూడ, కోదాడ డిపోలకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో కరపత్రాలను పంపిణీ చేస్తూ ఆర్టీసీ కార్మికులను కలిశారు. ఈ సందర్భంగా రోషపతి మాట్లాడుతూ ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీఎన్టీయూసీ అనుబంధ కార్మిక పరిషత్ బరిలో ఉందని తెలిపారు.ప్రజా సమస్యలతో నిరంతరం సంబంధం ఉన్న కార్మిక సంఘంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్తో పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం ప్రతిపాదిస్తున్న డిమాండ్లను వివరించారు.ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా ఉద్యోగులకు ఎనిమిది నెలల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, అద్దె బస్సుల విధానాన్ని రద్దు చేయాలని, ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణాను ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మొత్తం 12 డిమాండ్లతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర సిబ్బంది తమ సంఘం అభ్యర్థుల టైరు గుర్తుపై ఓటు వేసి మద్దతు ఇవ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వెంకన్న చందు నాగరాజు, రాము, నాగమణి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పల్లెపోగు అశోక్ నియామకం



**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6 ;**

అమరావతి పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పల్లెపోగు అశోక్ ను నియమిస్తూ అమరావతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డేగల సైదరాజు, ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు ఆదేశాల మేరకు.. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీ అభ్యర్థిగా నియమితులైన అశోక్ వృత్తి రీత్యా న్యాయవాది కావడం గమనార్హం.

# రోడ్డుపై భిక్షాటన చేస్తున్న చిన్నారులను చేరదీసిన పట్టణ సీఐ కరుణాకర్

## "చదువుకుంటారా.. చదివిస్తా" అంటూ ఆప్యాయంగా పలకరింపు

**(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా**






చేతుల్లో పుస్తకాలు పట్టుకుని బడికి వెళ్లాల్సిన చిన్నారులు.. బిక్షాపాత్రలు పట్టుకుని రోడ్డుపై నిల్చున్న దృశ్యం జగిత్యాల పట్టణంలో కలచివేసింది. ఎండను సైతం లెక్కచేయకుండా తల్లిదండ్రులతో కలిసి భిక్షాటన చేస్తున్న నాలుగైదేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులను చూసిన జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్ చలించిపోయారు. విధులకు వెళ్తున్న సమయంలో తహసీల్ చౌరస్తా వద్ద ఈ దృశ్యం ఆయన దృష్టికి రావడంతో వెంటనే వాహనాన్ని ఆపి చిన్నారుల వద్దకు వెళ్లారు.చిన్నారులను ఆప్యాయంగా చేరదీసిన సీఐ కరుణాకర్ వారితో కొద్దిసేపు వ ా ట ్ల డ ా ర ు . "చదువుకుంటారా.. మిమ్మల్ని చదివిస్తా" అంటూ వారిలో భరోసా నింపారు. పోలీసు అధికారి వెంట వస్తామని చిన్నారులు చెప్పడంతో వారిని ఆటోలో ఎక్కించి సురక్షితంగా తరలించారు. అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారులకు సమాచారం అందించి, చిన్నారుల సంక్షేమం, విద్య, భద్రతకు సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టేలా చర్యలు ప్రారంభించారు.సాధారణంగా విధుల్లో భాగంగా వెళ్లిపోకుండా, చిన్నారుల పరిస్థితిని గమనించి వెంటనే స్పందించిన సీఐ కరుణాకర్ చొరవ అభినందనీయం. పోలీసు విధుల్లో నేర నియంత్రణతో పాటు సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా చిన్నారుల భద్రత, సంక్షేమంపై కూడా పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి చాటి చెప్పింది.

# మేనేజ్మెంట్ కమిటీతో అంగన్వాడీ బలోపేతం....



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.06.**

మేనేజ్మెంట్ కమిటీల ఏర్పాటుతో అంగన్వాడీ కేంద్రాలు బలోపేతం అవుతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ అబ్దుల్ నసీరున్నీసా పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరు ఫోర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణమా మరియు అంగన్వాడి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని ఆమె నిర్వహించారు. మేనేజ్మెంట్ కమిటీలో ఎవరెవరు ఉంటారు... వారు ఏ పనులు చేయాలనే విధుల గురించి సూపర్వైజర్ నసీరున్నిసా వివరించారు. అంగన్వాడీ కార్యకర్త రజినీ, పద్మజ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# మాచవరం ఎస్సీ లపై జరిగిన దాడిలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హస్తం: రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06**

మాచర్ల: గురజాల నియోజకవర్గం మాచవరంలో రెండు రోజుల క్రితం టిడిపి పార్టీకి చెందిన ఎస్సీ సామాజిక వర్గాలు పై వైసీపీ ఎస్సీ వర్గీయులు దాడులు వెనుక మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హస్తముందని, అధికారం కోల్పోయిన దళితులపై వైసీపీ సైకోల దాడులు ఆగటం లేదని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ ధ్వజమెత్తాడు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా ఇదే గురుజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్, మంద ఏలియా లాంటి టీడీపీ ఎస్సీ లను అతికిరాతకంగా చంపించింది కాసు మహేష్ రెడ్డి అని స్పష్టంగా చెప్పారు. దళితులకు మేనమామ అని చెప్పి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత డాక్టర్ సుధాకర్, దుగ్గిరాల కరుణాకర్, డాక్టర్ అచ్చన్న, రేపల్లె రైల్వే స్టేషన్ లో దళిత మహిళపై అత్యాచారం లాంటి ఘోరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే రికార్డు స్థాయిలో నమోదయాయని వాపోయారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని వైసీపీ నాయకులు కులాల మధ్య మతాలు మధ్య చిచ్చుపెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతూ ఎన్నికల సమయంలో భయభ్రాంతులకు గురి చేయాలనే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. మీరు ఎన్ని ఆటంకాలు సృష్టించిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వం గెలుపొందుంతున్నదని అన్నారు.

# దివ్యాంగుడికి అన్నం తినిపించిన మహిళకు ఎమ్మెల్యే అభినందన

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 6 ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ అన్నదాన భవనంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న గాయత్రి దివ్యాంగ భక్తుడికి స్వయంగా భోజనం తినిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ ఘటన వీడియో వైరల్ కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించిన విషయం తెలిసిందే. మంగళవారం రాత్రి ప్రకాశరావు పాలెం ఎమ్మెల్యే కార్యాలయంలోనీ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గాయత్రిని శాలువా కప్పి స్వామివారి చిత్రపటాన్ని , శారిని బహూకరించి అభినందించారు. దివ్యాంగుడికి ఆప్యాయతతో భోజనం తినిపించడం గొప్ప మానవీయతకు ప్రతీక అన్నారు. ఆమె సేవాభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు, మండల తెదేపా అధ్యక్షుడు లంకా సత్యనారాయణ, ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, నాయకులు ఇమ్మడి రత్నాజీ, మొగతడకల ఓంప్రకాష్, మట్టపర్తి రూపేష్కుమార్, ఏపూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల కోర్కెలు తీర్చేంతవరకు సమ్మె తథ్యం...




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.06.**

వీఆర్ఏల కోర్కెలు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగించటం తథ్యమని వీఆర్ఏల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు ఉడుముల రవికుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని గ్రామ రెవిన్యూ సహాయకులు తమ కోర్కెలపై గుడ్లవల్లేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె మంగళవారంతో 21వ రోజుకు చేరింది. ప్రభుత్వానికి తమగోడును ఎన్ని రోజులుగా తెలియజేసినా...ఫలితం లేకపోతుందని ఆ సంఘ నాయకులు చార్లెస్, కిరణ్, ఫైజుల్లా, ఆదర్శ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# నెల్లూరు మున్సిపల్ స్కూళ్లకు మహర్దశ

- 25 పాఠశాలలను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో తీర్చిదిద్దుతాం
- పొంగూరు షరణి
- బడి పిల్లలతో షరణి సందడి.. హ్యాండ్ బాల్ ఆడి ఆశ్చర్యపరిచిన మంత్రి నారాయణ కుమార్తె
- విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం.. నెల్లూరు స్కూళ్ల రూపురేఖలు మారుస్తాం: షరణి



నెల్లూరు, సెప్టెంబర్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి నెల్లూరు నగరంలోని పలు ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలల్లో సందర్శించారు.. ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులతో ముచ్చటించడమే కాకుండా వారితో కలిసి క్రీడల్లో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు..నెల్లూరులోని 5వ డివిజన్ వైకుంటపురం స్కూల్, 4వ డివిజన్ జకీర్ హుస్సేన్ నగర్ స్కూల్, 3వ డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ కట్ట స్కూల్, 7వ డివిజన్ బిఆర్ఎస్ స్ట్రీట్ స్కూల్, 8వ డివిజన్ చిన్న పత్తి వారి స్కూల్, 9వ డివిజన్ సిబి నగర్ స్కూల్ మరియు 14వ డివిజన్ ఎమ్ఎస్ఎమ్ స్కూళ్లను శరణి పరిశీలించారు. పర్యటనలో భాగంగా పాఠశాలల విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, వారి యోగక్షేమాలు, విద్యాభ్యాసం అందిస్తున్న తీరు గురించి ఆరా తీశారు. అనంతరం షరణి విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా హ్యాండ్ బాల్ ఆడి ఆశ్చర్యపరిచారు..ఈ సందర్భంగా షరణి మాట్లాడుతూ, నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ముందుకు సాగినప్పుడే నెల్లూరు నిజమైన అభివృద్ధి సాధిస్తుందనేది తమ నాన్నగారి ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. నెల్లూరులోని దాదాపు 25 మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 50,000 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వాటి అభివృద్ధి బాధ్యతను తమకు అప్పగించారని వెల్లడించారు. ప్రతీ పాఠశాలను అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక మౌలిక వసతులు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్‌తో రీనోవేట్ చేయనున్నట్లు తెలిపారు. అలాగే నారాయణ గ్రూప్స్ సహకారంతో ఉపాధ్యాయులకు కూడా మెరుగైన అకాడమిక్ శిక్షణ అందించే బాధ్యతను తామే తీసుకుంటామని ప్రకటించారు.

## బాధిత బాలికకు మెరుగైన వైద్యం, కుటుంబానికి అండగా ప్రభుత్వం

### నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటాం: ఏపీ ఎస్సీపీసీఆర్ సభ్యురాలు కేజీ వెంకట పద్మలత

నెల్లూరు, అక్టోబర్ 6 : జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అత్యాచారానికి గురైన బాలికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపీఎస్సీపీసీఆర్) సభ్యురాలు కేజీ వెంకట పద్మలత పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ మాధవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ శైలజ ఘటనకు సంబంధించిన వివరాలను, బాలికగా అందిస్తున్న వైద్య సహాయం, తదుపరి చర్యలను కమిషన్ సభ్యురాలికి వివరించారు. ఈనెల 4వ తేదీన నెల్లూరు జ్యోతి నగర్ రైల్వే ట్రాక్ సమీపంలోని ఓ చర్చి వద్ద 13ఏళ్ళ మానసిక వికలాంగురాలిపై అత్యాచారం జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, బాలికకు సత్వర వైద్యం అందేలా సత్వర చర్యలు తీసుకున్నట్టు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగ శైలజ తెలిపారు. వేదాయపాలెం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వపరంగా బాలిక కుటుంబానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కేజీ వెంకట పద్మలత మీడియాతో మాట్లాడుతూ బాధిత బాలికకు జీజీహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో నైతిక మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబానికి ఆసరాగా నిలిచేందుకు బాలిక తల్లి కోరిన విధంగా నైపుణ్యాభివృద్ధి ద్వారా జీవనోపాధికి సహకారం



అందించేలా ఐసీడిఎస్ పీడీ, సూపరింటెండెంట్‌లకు సూచించినట్లు తెలిపారు.

బాధిత బాలిక మానసిక వైకల్యంతో ఉన్న బాలిక అని, ఆమెపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారని చెప్పారు. ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలల్లో మొబైల్ ఫోన్ల వినియోగం, ఆన్‌లైన్ వేధింపుల నియంత్రణ తదితర అంశాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలని కమిషన్ తరపున సూచించినట్లు తెలిపారు.

ఈ ఘటనకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు సమగ్ర నివేదిక సమర్పించామని, ఘటనపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని ఏపీఎస్సీపీఆర్ సభ్యురాలు కేజీ వెంకట పద్మలత తెలిపారు.

# విక్టర్ లయన్స్ ఘన విజయం




జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 06:

రింగ్ రోడ్డు రాక్స్ మరియు ఓబులేసుని పల్లె విక్టర్ లయన్స్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది.

రంగమ్మ హాస్పిటల్ డాక్టర్ దశరథ్ టాస్ వేసి మ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు. టాస్ గెలిచిన ఓబులేసుని పల్లె విక్టర్ లయన్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది.

మొదట బ్యాటింగ్ చేసిన విక్టర్ లయన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది.

అనంతరం 121 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రింగ్ రోడ్డు రాక్స్ జట్టు విక్టర్ లయన్స్ బౌలర్ల ధాటికి 15.3 ఓవర్లలో 70 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో ఓబులేసుని పల్లె విక్టర్ లయన్స్ జట్టు 50 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన నరేంద్ర స్టార్క్ కు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు బహుమతిని అందజేశారు.

# చెత్త నుంచి సంపద సృష్టించాలి



జనసముద్రం న్యూస్ /

ఏలూరు జిల్లా/ అక్టోబర్ 6/ ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమలలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వద్ద మంగళవారం హరిత రాయబారులు, పీడీవోలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీడీవో జి.రాజమనోహర్, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.సత్యరామనాథ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీపీఆర్సీ బృందం, అన్ని పంచాయతీల పీడీవోలు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ...ప్రతి పంచాయతీలో నెలకు కనీసం టన్ను వర్మీ కంపోస్ట్ ఉత్పత్తి చేయాలని, ఇంటింటా తడి చెత్తకు బిన్, పొడి చెత్తకు బ్యాగ్ ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆదాయం సమకూర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హరిత రాయబారులు,డీపీఆర్సీ బృందం, పంచాయతీల పీడీవోలు, పంచాయతీ కార్యదర్శి జి టి వి శ్రీనివాసరావు, అన్ని పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నలభై ఏళ్ల కల నెరవేరింది పల్లిపాడులో విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

- మాటిస్తే నెరవేర్చే ప్రభుత్వం కూటమిది పేదలకు నాణ్యమైన వైద్యమే ప్రాధాన్యత
- రాష్ట్రంలో రూ.1,128 కోట్లతో 4,472 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణం
- ఇందుకూరుపేట మండలంలో రూ.1.44 కోట్లతో 4 నూతన విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం
- డిసెంబరు 1 నుంచి అర్హులందరికీ కొత్త పింఛన్లు ప్రతి ఒక్కరికీ ఇల్లు, ఇంటి స్థలం ఇచ్చి తీరుతాం
- పెన్నానది పొర్లుకట్ట పెద్ద ప్రాజెక్టు, సీఎం దృష్టికి తీసుకెళ్లాం, తప్పకుండా మంజూరు చేయిస్తాం
- మనస్పర్థలు పక్కనబెట్టి కూటమి నాయకులు కలసికట్టుగా సాగాలి స్థానిక ఎన్నికల్లో విజయమే ధ్యేయం

నెల్లూరు, అక్టోబర్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పల్లెల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఇందుకూరుపేట మండలం, పల్లిపాడు గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 'పల్లె పండుగ 3.0' కింద సీసీ రోడ్డు పనులతో పాటు ఉపాధి హామీ, ఎంపీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు.

**గ్రామాల్లోనే మెరుగైన వైద్యం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, పల్లిపాడు గ్రామంలో గత 40 ఏళు ...గా హెల్త్ క్లినిక్ లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానికులు తన దృష్టికి తెచ్చారని, వారి కష్టాలను తీరుస్తూ ఈరోజు క్లినిక్‌ను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 24 జిల్లాల్లోని 87 నియోజకవర్గాల్లో రూ.103 కోట్లతో నిర్మించిన 267 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించామని



తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 4,472 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1,128 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. అందులో భాగంగా మన ఇందుకూరుపేట మండలంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.44 కోట్లతో కొరుటూరు, సోమరాజుపల్లి, ఇందుకూరుపేట బిట్స్, పల్లిపాడు ప్రాంతాల్లో ఒక్కో క్లినిక్‌ను రూ.36 లక్షలతో నిర్మించామని తెలిపారు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలకు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే వైద్య సేవలు అందుతాయని, డాక్టర్లు, ఏఎన్ఎంలు, సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. పల్లెల్లో ఎంతో నిబద్ధతతో సేవలు అందిస్తున్న వైద్య బృందానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**పల్లె పండుగ 3.0తో పల్లెల ప్రగతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు మన జిల్లాలోని ఉదయగిరి నియోజకవర్గంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.11,300 కోట్లతో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అందులో భాగంగా కోవూరు నియోజకవర్గానికి రూ.9.60 కోట్లు కేటాయించగా, 217 అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా పల్లిపాడు గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో 'పల్లె పండుగ 2.0' కింద రూ.10 కోట్లతో డ్రెయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు రూ.800 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు.

**కొత్త పింఛన్లు అర్హులందరికీ ఇళ్ల స్థలాలు**

గత ప్రభుత్వం చేసిన అస్తవ్యస్త పనుల వల్ల గృహ నిర్మాణ శాఖలో అనేక సమస్యలు తలెత్తాయని, అవన్నీ సరిదిద్ది అర్హులైన ప్రతి పేదవారికీ ఇల్లు, ఇంటి స్థలం ఇచ్చి తీరుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డిసెంబరు 1వ తేదీ నుంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పింఛన్లు అందిస్తామని స్పష్టం చేశారు.

**పెన్నానది పొర్లుకట్ట నిర్మాణానికి కృషి చేస్తాం**

పెన్నానదిలో వరద ప్రవాహం పెరిగిన సమయంలో పొర్లుకట్ట వద్ద అక్కడక్కడా కట్టలు కోతకు గురై కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. ఈ సమస్య లేకుండా పెన్నానదికి రక్షణగా పొర్లుకట్ట నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో హోం మంత్రి దృష్టికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్లామని ఎమ్మెల్యే తెలిపారు. ఇది పెద్ద ప్రాజెక్టు కావడంతో మంజూరుకు కొంత సమయం పడుతోందని, తప్పకుండా మంజూరు చేయించి పొర్లుకట్ట నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

**స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపే సీఎం చంద్రబాబు కి బహుమానం**

రాబోయేస్థానికసంస్థలఎన్నికలను పురస్కరించుకుని ఇందుకూరుపేట మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఒకే కుటుంబంలో అన్నదమ్ముల మధ్య మనస్పర్థలు వచ్చినట్లే, రాజకీయాల్లో చిన్నచిన్న అభిప్రాయభేదాలు ఉండటం సహజమని, నాయకులందరూ ఒకచోట కూర్చొని మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కూటమి నాయకులందరూ తనకు సమానమేనని స్పష్టం చేశారు. ఇందుకూరుపేట మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అన్ని స్థానాలు గెలుచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కానుకగా ఇవ్వాలని కోరారు.

# వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

- రామతీర్థంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వరుణ యాగం
- రైతులు, మత్స్యకారులు, మహిళలతో కలిసి యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే
- రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు
- కోవూరు నియోజకవర్గంలో ఈ ఏడాది పంటలు బాగా పండాయిరైతుల్లో ఆనందం





నెల్లూరు, సెప్టెంబర్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, మత్స్యకారులు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కోవూరు నియోజకవర్గంవిడవలూరుమండలంరామతీర్థంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వరుణ యాగం నిర్వహించారు. కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు, మత్స్యకారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో యాగాన్ని పూర్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు.

రైతులు,మత్స్యకారులుఅధికంగా ఉన్న విడవలూరు మండలంలోఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ప్రత్యేకమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అందులోనూ ఎంతో ప్రతిష్ఠాత్మకమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ఇందుకోసం ఎంపిక చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వాముల ఆధ్వర్యంలో వరుణ జపం, యాగం నిర్వహించామని, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.

వరుణ దేవుడి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, మత్స్యకారులకు మంచి రోజులు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ప్రజల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే గారు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి కుటుంబంపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

కోవూరు నియోజకవర్గంలో ఈ ఏడాది రైతులు ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు.

విడవలూరుమండలంతోపాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పంటలు బాగా పండాయని, రైతుల ముఖాల్లో ఆ సంతోషం కనిపిస్తోందని చెప్పారు. ముఖ్యంగా పుట్టి వడ్లకు రూ.28 వేల నుంచి రూ.30 వేల వరకు ధర పలుకుతోందని, ఇంత మంచి ధర గతంలో ఎప్పుడూ చూడలేదని రైతులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఇకపై కూడా ఇదే విధంగా ప్రకృతి అనుకూలించి పంటలు బాగా పండాలని, రైతులకు మంచి దిగుబడులతో పాటు గిట్టుబాటు ధరలు లభించాలని శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. రైతులు, మత్స్యకారులు, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ స్వామివారిని ప్రార్థించారు.

# మావుళ్ళమ్మ ఆలయంలో వరుణ మంత్ర జపం

## మూడు రోజులపాటు జరిగే వరుణ మంత్ర జపం పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం అక్టోబర్ 6

జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిది

సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలనే సత్సంకల్పంతో వరుణ మంత్ర జపాన్ని నిర్వహించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.

భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో మూడు రోజులపాటు జరిగే వరుణ మంత్ర జపం పూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, వేద పండితులు వేద మంత్రాలతో వరుణ మంత్ర జపం పూజను నిర్వహించారు.



మంచి వర్షాలు కురవాలని ఆ మావుళ్ళమ్మ అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, ఏఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్, ఆలయ చైర్మన్ బోండాడ నాగ భూషణం, పాలకవర్గ సభ్యులు రామాయణం శ్రీనివాసరావు, ఇందుకూరి



సుబ్రహ్మణ్య రాజు, మిర్తిపాటి గున్నేశ్వరరావు, పాపోలు ఏడుకొండలు, అతికేల ప్రసాద్, జి శిరీష సూరిబాబు, మల్లువలస రాము లక్ష్మి, సత్యవతి, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,అక్టోబర్ ,07,2026

## అభ్యర్థులను సీఎం చంద్రబాబు ప్రకటిస్తారు

- ఆమేరకు అభ్యర్థులను గెలిపించాలి.
- ప్రతిపక్షానికి మనం చేసిన అభివృద్ధి కనబడట్లేదు.
- బుచ్చి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి.



నెల్లూరు, అక్టోబర్ 6, జన సముద్రం జిల్లా ప్రతినిధి.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థుల ఖరారును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీల్డ్ కవర్లలో పంపిస్తారని వారి గెలుపుకు మనం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో నీ పలు వార్డులలో సుమారు ఐదు కోట్ల పైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఇవన్నీ ప్రతిపక్షానికి కనిపించట్లేదు అన్నారు.కూటం ప్రభుత్వం బీసీల ప్రభుత్వం అని, కానీ బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే దానిని అడ్డుకునేందుకుహైకోర్టులోప్రతిపక్షంఅడ్డుకుంటుంద న్నారు. ఇవన్నీ లెక్కచేయకుండా రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తుపెట్టుకుని ప్రజలు ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : కొత్త నాగేంద్ర కుమార్






జనసముద్రం న్యూస్ ప్రతినిధి:పండు బాబు
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 6: కైకలూరు మండలం కొల్లేటి కోట లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచభూతాలు సమాజ శ్రేయస్సుకు సహకరించేల వర్షాలు పుష్కలంగా పడి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సారధ్యంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలు లో నిర్వహించే " వరుణ యాగం " కార్యక్రమం లో భాగంగా కొల్లేటి కోట పెద్దింటి అమ్మ వారి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి " వరుణ యాగం " చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొత్త నాగేంద్ర కుమార్(నాగబాబు), దేవస్థానం ఛైర్మన్ జల్లూరి వెంకన్న,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,దేవస్థానం ధర్మకర్త మండలి సభ్యులు కొల్లి రాంబాబు,పన్నాస వెంకట సుబ్బారావు,కైకలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు,దేవస్థానం కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్ కు ఎమ్మెల్యే చేయూత



జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 6 /ద్వారకాతిరుమల
ద్వారకాతిరుమల మండలం, పంగిడిగూడెం పంచాయతీ సూర్యచంద్రరావుపేటకు చెందిన ఉప్పలపాటి సురేష్ బాబు అనారోగ్యంతో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుంటున్నారు. నిరుపేద కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3,04,100 విలువైన ఎల్ఓసీ మంజూరు చేయించారు. అండగా నిలిచిన ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కామినేనికి వినతి పత్రం అందించిన ఆశ, అంగనవాడి వర్కర్లు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి : పండు బాబు
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 6:
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ ఛైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం వరహాపట్నం గ్రామములో వారి నివాసం వద్ద అంగన్వాడీ వర్కర్లు మరియు ఆశా వర్కర్లు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు మరియు డిమాండ్లపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కామినేని క్షుణ్ణంగా పరిశీలించి మంత్రులతో మరియు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్‌డిఏ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

తూర్పుగోదావరి/ సీతానగరం/
అక్టోబర్ 06/ జనసముద్రం న్యూస్:
భూ హక్కుల పరిరక్షణ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పష్టం చేశారు. మునికూడలి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన రైతులకు స్వయంగా పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రైతుల భూములకు సంబంధించిన పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల బొమ్మలు ముద్రించి అన్నదాతల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. దానికి స్వస్తి పలుకుతూ అధికారిక రాజముద్రతో పుస్తకాలను అందించి, భూములకు చట్టబద్ధమైన భద్రత కల్పిస్తున్నామన్నారు.



గత ప్రభుత్వంలో జరిగిన భూ రీ-సర్వే తప్పులను సరిదిద్ది, వివాదాలను పరిష్కరిస్తూ అర్హులైన రైతులందరికీ పూర్తి హక్కులు పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకమ్మ శ్రీనివాస్, మండల అధికారులు, కుటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి విరమణ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అంబటి రాము

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది అక్టోబర్ 6
అల్లూరి జిల్లా కొయ్యూరు, పాడేరు నియోజకవర్గం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ పట్ల అభిమానం, సానుభూతితో కొనసాగుతున్న కొయ్యూరు మండల కేంద్రానికి చెందిన అంబటి రాము ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జిసిసి మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని అంబటి రాము పార్టీలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా అంబటి రాము మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ అంటే నాకు మొదటి నుంచి ఎంతో అభిమానం. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ పట్ల సానుభూతితో కొనసాగుతున్నాను. ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవీ విరమణ పొందిన అనంతరం ఇకపై పూర్తి



సమయాన్ని పార్టీ కార్యక్రమాలకు కేటాయించి, పార్టీ కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపారు.అదేవిధంగా మాజీ శాసనసభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ తో తనకు ఉన్న పరిచయాలను, ఆయనతో కలిసి గడిపిన సందర్భాలను, అప్పటి మధురమైన జ్ఞాపకాలను ఈ సందర్భంగా అంబటి రాము గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీతో తనకు ఉన్న అనుబంధంలో అప్పటి పరిచయాలు, నాయకులతో ఉన్న అనుభవాలు ఎప్పటికీ గుర్తుండిపోయే విషయాలని పేర్కొన్నారు.ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం తనకు సంతోషంగా ఉందని, పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని భావిస్తున్నట్లు రాము తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రసాద్ నాయకత్వంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తానని చెప్పారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసి పనిచేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని అంబటి రాము పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రావు మాజీ ఎంపీపీ గొలుసు సత్యనారాయణ మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన చిట్టిబాబు బీమరాజు చిరంజీవి రామూర్తి ఖాన్ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పంటల వారీగా రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

నెల్లూరు, అక్టోబర్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం సాధారణ స్థాయిలో లేకపోవడం, వర్షాలు ఆలస్యం, వర్షాల మధ్య ఎక్కువ విరామం ఏర్పడే నెల్లూరు జిల్లా రైతులు పంటల వారీగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి.సత్య వాణి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు
జిల్లాలో ప్రధానంగా వరి, వేరుశెనగ, కందులు, పెసలు, మినుములు, శనగ, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు సాగు అవుతున్నందున, నీటి లభ్యత, నేలలో తేమ, వర్షపాతం మరియు స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళికను రూపొందించుకోవాలని రైతులకు సూచించారు

**వరి పంట**

వరి పంటకు నీటి అవసరం ఎక్కువగా ఉండే కారణంగా నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని పంట ప్రణాళిక చేసుకోవాలి.
తగిన వర్షపాతం మరియు నేలలో సరిపడ తేమ ఉన్నప్పుడే నాట్లు/విత్తనాలు చేపట్టాలి.
తక్కువ నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో తక్కువ కాలపరిమితి కలిగిన, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వరి రకాలను వ్యవసాయ శాఖ సలహాతో ఎంపిక చేసుకోవాలి.
నారుమడుల్లో నీటిని వృథా చేయకుండా తగిన నీటి నిర్వహణ పాటించాలి.
నాట్ల అనంతరం పొలంలో అవసరానికి మించి నీటిని నిల్వ ఉంచకుండా శాస్త్రీయ నీటి నిర్వహణ పద్ధతులను పాటించాలి.
పంట కీలక దశల్లో నీటి కొరత రాకుండా ముందస్తు నీటి ప్రణాళిక రూపొందించుకోవాలి.
నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై స్థానిక వ్యవసాయ అధికారుల సలహా తీసుకోవాలి.
ఎరువులను నేల పరీక్ష మరియు వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు మాత్రమే వినియోగించాలి.

**వేరుశెనగ పంట**

వేరుశెనగలో విత్తన దశ మరియు కాయల అభివృద్ధి దశల్లో తగిన నేలతేమ చాలా ముఖ్యమైనది.
తగిన వర్షం వచ్చిన తర్వాత నేలలో సరిపడ తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాలి.
తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో తక్కువ కాలపరిమితి కలిగిన అనుకూల రకాలను ఎంపిక చేసుకోవాలి.
పొలంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, అదే సమయంలో నీరు త్వరగా బయటకు పోకుండా తగిన భూసంరక్షణ చర్యలు చేపట్టాలి.
కలుపు నివారణను సమయానికి చేపట్టి నేలలోని తేమను పంటకు అందుబాటులో ఉంచాలి.
పుష్పించే దశ మరియు కాయల అభివృద్ధి దశలో నేలతేమను ప్రత్యేకంగా పర్యవేక్షించాలి.
అవసరమైనప్పుడు మాత్రమే నీటిపారుదల చేయాలి.
పప్పుధాన్యాలు, కందులు, పెసలు, మినుములు, శనగ
పప్పుధాన్యాలు సాధారణంగా తక్కువ నీటితో సాగు చేయగలిగిన పంటలు అయినప్పటికీ, వర్షాల మధ్య దీర్ఘకాలిక విరామం ఏర్పడితే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది.
వర్షం మరియు నేలతేమ ఆధారంగా సరైన సమయంలో విత్తనాలు వేయాలి.
తక్కువ కాలపరిమితి కలిగిన, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన రకాలను వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఎంపిక చేసుకోవాలి.
విత్తన శుద్ధి చేసి విత్తడం ద్వారా మొలక శాతం మరియు పంట సాంద్రత మెరుగుపరచుకోవాలి.
పొలంలో కలుపును ప్రారంభ దశలోనే నియంత్రించాలి.
నేలలో తేమను నిలుపుకోవడానికి అంతరకృషి మరియు తగిన తేమ సంరక్షణ పద్ధతులను పాటించాలి.

**మొక్కజొన్న**

మొక్కజొన్నలో మొలక దశ, పూత దశ మరియు గింజ అభివృద్ధి దశల్లో తగిన నేలతేమ అవసరం.
సరిపడిన నేలతేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేయాలి.
తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో స్థానికంగా సిఫార్సు చేసిన తక్కువ కాలపరిమితి రకాలను పరిగణించాలి.
మొక్కల మధ్య తగిన దూరం పాటించి అధిక సాంద్రత వల్ల నీటి పోటీ ఏర్పడకుండా చూడాలి.
కలుపు మొక్కలను సమయానికి నియంత్రించాలి.
పూత మరియు గింజ అభివృద్ధి దశల్లో నేలతేమను ప్రత్యేకంగా పర్యవేక్షించాలి.
అందుబాటులో ఉన్న నీటిని కీలక దశల్లో ప్రాధాన్యతతో వినియోగించాలి.

**జొన్న / సోర్గమ్**

జొన్న పంట తక్కువ నీటి పరిస్థితులను తట్టుకోగలిగినప్పటికీ, పంట స్థాపనకు తగిన ప్రారంభ నేలతేమ అవసరం.
సరైన వర్షపాతం అనంతరం నేలలో తగిన తేమ ఉన్నప్పుడు విత్తనాలు వేయాలి.
స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన రకాలను ఎంపిక చేసుకోవాలి.
పొలంలో తేమను సంరక్షించేందుకు అంతరకృషి, తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలి.
అవసరమైనప్పుడు మాత్రమే నీటిపారుదల చేయాలి.
పంటకు అనుకూలమైన చోట మల్చింగ్ ద్వారా నేల తేమను సంరక్షించుకోవచ్చు.
రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన సాధారణ చర్యలు

**విత్తనాల విషయంలో**

తగిన నాణ్యత కలిగిన ధృవీకృత విత్తనాలను మాత్రమే వినియోగించాలి. అవసరానికి మించి విత్తనాలు కొనుగోలు చేసి నిల్వ చేయకుండా, పంట ప్రణాళిక ప్రకారం విత్తనాలను సమకూర్చుకోవాలి.

**నేలతేమ సంరక్షణ**

బండ్లు, ఫరోలు, అంతరకృషి, మల్చింగ్ తదితర స్థానికంగా అనుకూలమైన పద్ధతులను ఉపయోగించి వర్షపు నీటిని పొలంలో నిలుపుకోవాలి.
నీటి నిర్వహణ
అందుబాటులో ఉన్న నీటిని పంట కీలక దశలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలి. సాధ్యమైన చోట డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను ఉపయోగించాలి.

**వర్షపు నీటి సంరక్షణ**

ఫార్మ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌లు, చెరువులు మరియు ఇతర నీటి సంరక్షణ నిర్మాణాలను సమర్థవంతంగా ఉపయోగించాలి.
ఎరువుల వినియోగం
నేల పరీక్ష మరియు సంబంధిత పంటకు సిఫార్సు చేసిన మోతాదుల ఆధారంగా మాత్రమే ఎరువులను వినియోగించాలి. తేమ లేని నేలలో అధిక మోతాదులో ఎరువులు వేయకుండా జాగ్రత్త వహించాలి.
కలుపు మరియు తెగుళ్ల నియంత్రణ
వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను క్రమం తప్పకుండా పరిశీలించి, తెగుళ్లు మరియు వ్యాధుల ప్రారంభ దశలోనే వ్యవసాయ అధికారుల సలహాతో నియంత్రణ చర్యలు చేపట్టాలి.
పంట బీమా
అర్హత కలిగిన రైతులు అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పంట బీమా సదుపాయాన్ని వినియోగించుకోవాలి.

## వర్షాలు విస్తారంగా కురవాలి- వరుణ యాగంలో మంత్రి నారాయణ

**ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వరుణ యాగాలు: మంత్రి**

నెల్లూరు, అక్టోబరు 6: జనసముద్రం జిల్లా ప్రతినిధి
రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురిసి జలాశయాలు నిండాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. నెల్లూరు సిటీ మూలాపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజుల స్వామి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగంలో మంత్రి నారాయణ తన కుమార్తె షరణితో కలిసి పాల్గొన్నారు. యాగంలో పూర్ణాహుతి సమర్పించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉందని, దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. సాధారణంతో పోలిస్తే వర్షపాతం 54 శాతం తక్కువగా నమోదైందని



చెప్పారు.ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలపై వర్షాభావ ప్రభావం ఎక్కువగా ఉందన్నారు.
ఇటీవల కురిసిన వర్షాలతో ఉత్తరాంధ్రలో పరిస్థితి కొంత మెరుగుపడిందని తెలిపారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లోనూ విస్తారంగా వర్షాలు కురవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు సాగు చేసుకునేందుకు అవసరమైన నీరు అందుబాటులోకి రావాలని, ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండాలని ప్రార్థించానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుఆకాంక్షిస్తున్నారని



మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వరుణ యాగాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ జనార్దన్, ఈవో జానకి, ఆలయ చైర్మన్ వేలూరు పెంచలరాజు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, డివిజన్ టీడీపీ నేతలు గండవరం నాని, అన్నంగి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాలతో కళాఖండాలు







**- మహిళల నైపుణ్యానికి అభినందనలు**

**- నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**నరసాపురం అక్టోబర్ 6 జనసముద్రం ప్రతినిధి**

నరసాపురం క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ని పలువురు మహిళా హస్త కళాకారుల కార్మికులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర జౌళి శాఖ సహకారంతో నిర్వహించిన వర్క్ షాప్ లో శిక్షణ పొందిన వీరు గుర్రపు డెక్క ఉపయోగించి అద్భుతంగా తీర్చిదిద్దిన క్యారీ బ్యాగులు, బుక్ స్టాండ్స్, బొకేలు, ల్యాంప్స్ వంటి వివిధ రకాల హస్తకళలను ఎమ్మెల్యే చూపించారు. తమ స్వయంకృషితో అద్భుతమైన వస్తువులను తయారు చేసిన మహిళల నైపుణ్యాన్ని, వారి కష్టాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ హస్తకళల ద్వారా మరింత ఉపాధి పొందుతూ, ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా వారికి పలు అమూల్యమైన సూచనలు అందజేశారు.

# ఘనంగా జరిగిన వడ్డే ఓబన్న 180వ వర్ధంతి కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 6 ;**

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. దేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం వలస పాలకుల దోపిడీని, దమనకాండను ధైర్యంగా ఎదిరించి, ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర జాతి పితామహుడు వడ్డె ఓబన్న 180వ వర్ధంతి కార్యక్రమాన్ని మాచర్ల పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల వడ్డే ఓబన్న విగ్రహం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఓర్స్ క్రాంతి కుమార్, దేరంగుల చెన్నకేశవులు, మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల అనిల్ కుమార్, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, బండ్ల శ్రీనివాసరావు, బృంగా రమణయ్య, వజ్రం నాయక్, కొమెర శివ, ఉప్పుతోళ్ల ఏడుకొండలు, దేరంగుల మంగమ్మ, పోలూరి నరసింహారావు, కంభంపాటి అనిల్ కుమార్, తమ్మిశెట్టి ఏడుకొండలు, దేరంగుల కాశయ్య, కొమెర శ్రీను, దేరంగుల పెద్ద దాసరయ్య, మంజుల అంజి, ఉప్పతోళ్ళ దుర్గారావు, ముదిశెట్టి శ్రీనివాసరావు, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల కుమార్, చల్లా సాంబ, గుంజ కృష్ణ, బత్తుల చిన్నబ్బాయి, మంజుల శ్రీను (మంజులరావు), గట్ల కోటిరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, షేక్ జానీ బాషా, వేముల మంగమ్మ, ఉప్పుతోళ్ల చెన్నకేశవులు, షేక్ సుభాని (చెప్పుల షాప్), మాచర్ల బాబు మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో కొత్త పెన్షన్ల కోసం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 6;**




పల్నాడు జిల్లాలో మొత్తం 62,866 పెన్షన్లు ఆన్లైన్ నందు నమోదు చేసుకోగా అందులో 7311 మంది లబ్ధిదారుల అప్లికేషన్స్ ఆన్లైన్ నందు తిరస్కరంచగా,70 మంది దరఖాస్తులు పెండింగ్ లో మరియు 55,485 లబ్ధిదారుల వివరములు రాష్ట్ర స్థాయిలోని సంబంధిత శాఖల వారి దగ్గర పరిశీలన కొరకు పంపారు. ఈ పెన్షన్ లబ్ధిదారులు అప్రూవల్ కొరకు ఎటువంటి మధ్యవర్తులు లేదా ఇతరులకు సంబంధించి ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని,ఎవరైనా ఫించన్ లబ్ధిదారులకు మేము పెన్షన్ శాంక్షన్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తే లేదా అటువంటి పనులకు ఎవరైనా పాల్పడినట్లు తెలిస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని జిల్లా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటన లో స్పష్టం చేశారు.

# మీ మార్ట్' జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల





**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**అక్టోబర్ 06/జనసముద్రం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మీ మార్ట్' - జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఇనుగంటివారిపేట గ్రామంలో మంగళవారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి తొలి విక్రయాన్ని ప్రారంభించిన అనంతరం బలరామకృష్ణ ఉత్పత్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తెచ్చామన్నారు. "మీ మార్ట్... నీది... నాది... మనందరిదీ" నినాదంతో ఒకే చోట బియ్యం, పప్పులు, నూనెలు, మసాలాలు, వ్యక్తిగత సంరక్షణ వస్తువులతో సహా 64 రకాల నాణ్యమైన నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

బహిరంగ మార్కెట్ కంటే 5 నుండి 6 శాతం తక్కువ ధరలకే ఇవి లభిస్తాయని, దీనివల్ల కుటుంబాలకు నెలవారీ ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, పౌర సరఫరాల శాఖ అధికారులు మరియు స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు




**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 6**

ఏలూరు రూరల్ మండలం శ్రీపర్రు గ్రామంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.క్రాఫ్ జిల్లా కోఆర్డినేటర్ రొంపిచర్ల వినోద్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో బాల్య వివాహం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శ్రీపర్రును బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. బాల్య వివాహ సమాచారం తెలిస్తే 1098, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ... బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండాలని తెలిపారు.కార్యక్రమంలో సిబ్బంది పల్లవి, రమాదేవి, రాజ్యలక్ష్మి, డ్వాక్రా మహిళలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# తాకట్టు వ్యాపారి గ్రంధి బాబి హత్య కేసు ఛేదించిన పోలీసులు







**- నలుగురు నిందితులు అరెస్ట్**

**- భారీగా బంగారం, వెండి స్వాధీనం**

**మొగల్తూరు అక్టోబర్ 06**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

ప్రముఖ తాకట్టు వ్యాపారి గ్రంధి బాబి హత్య కేసును మొగల్తూరు పోలీసులు ఛేదించారు. పక్కా ఆధారాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నలుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి భారీగా బంగారం, వెండి వస్తువులతో పాటు నగదు, ఆస్తి పత్రాలు, పాత కరెన్సీ నోట్లు, నాణేలను స్వాధీనం చేసుకున్నట్లు నరసాపురం డీఎస్పీ మేక సుధాకర్ వెల్లడించారు.

**నలుగురు నిందితులు వీరే**

కేసులో ఏ1 మామిడిశెట్టి కళ్యాణ్ కుమార్, ఏ2 మోకా లక్ష్మీ వర ప్రసాద్ వర్మ, ఏ3 చింతలపూడి సంతోష్, ఏ4 దొంగ సాయి గణేష్ నిందితులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి 8 కేజీల వెండి వస్తువులు, 17 గ్రాముల బంగారు వస్తువులు, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు ఒక ఆస్తి డాక్యుమెంట్, పాత కరెన్సీ నోట్లు, పాత నాణేలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

**బ్యాంకుల్లోనూ బంగారం తాకట్టు!**

ఈ కేసు దర్యాప్తులో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. 446 గ్రాముల బంగారు వస్తువులు మనపురం ఫైనాన్స్, బంధన్ బ్యాంకుల్లో తాకట్టులో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ బంగారం కూడా కేసు దర్యాప్తులో కీలక ఆధారంగా మారింది.

కోర్టుకు నిందితులు రిమాండ్‌కు తరలింపు

కేసులో అరెస్టు చేసిన నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు నరసాపురం డీఎస్పీ మేక సుధాకర్ తెలిపారు. హత్యకు దారితీసిన పరిస్థితులు, నిందితుల పాత్ర, స్వాధీనం చేసుకున్న ఆస్తులపై పోలీసులు మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సంచలనం సృష్టించిన గ్రంధి బాబి హత్య కేసును సమర్థవంతంగా ఛేదించిన మొగల్తూరు పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి, డీఎస్పీ మేక సుధాకర్ అభినందించారు. తక్కువ సమయంలో కేసును ఛేదించి నిందితులను గుర్తించడం పట్ల పోలీసు అధికారులను ప్రశంసించారు.

# గ్రామాలకు మహర్దశ కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు

## పల్లె పండుగ 3.0 లో భాగంగా వీరవాసరం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు







**భీమవరం/వీరవాసరం అక్టోబర్ 06**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

గ్రామాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, పల్లె పండగ కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం పల్లె పండుగ 3.0 లో భాగంగా వీరవాసరం మండలంలోని పలు గ్రామంలో ఎమ్మెల్యే అంజిబాబు పర్యటించి సీసీ రోడ్లకుశంకుస్థాపనలు,పలురోడ్లనుప్రారంభించారు. బిజి పాలెం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, పంజావేమవరం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన జిఎస్ బి రోడ్డు ప్రారంభోత్సవం, రాయకుదురు గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, వీరవల్లిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు శంకుస్థాపన, చింతలకోటి గరువు గ్రామాల్లో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 1.0, జెడ్పీ గ్రాంట్ లో మంజూరైన నిధులతో నిర్మించిన జిఎస్ బి రోడ్డు, సీఐ రోడ్డు ప్రారంభోత్సవం, తోకలపూడి గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, ఎంపీపీ గ్రాంట్ నిధులతో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ ను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లు ప్రారంభించారు.

ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగుపడితే ప్రజల రోజువారీ రాకపోకలతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడం, అత్యవసర సేవలు గ్రామాలకు అందుబాటులోకి రావడం వంటి అంశాలకుఉపయోగపడేఅవకాశంఉంటుందన్నారు. పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధి వెలుగులు నింపిందన్నారు. పల్లె పండుగ 3.0లో భాగంగా రూ 11,085 కోట్లతో గుడ్ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగనున్నాయన్నారు.

రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో రూ 2,700 కోట్ల వ్యయంతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని, భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# నూతన ఎస్పీని మర్యాద పూర్వకముగా కలిసిన..

# డివిఎంసి సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియు ప్రజా సంఘాల నాయకులు

**జనసముద్రంన్యూస్,అక్టోబర్ 6**
**మాచర్ల, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ;**

ఇటీవల పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జగదీష్ ఆదహల్లిని మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయం నందు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకముగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్నిఅందజేసివారుఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మరియుప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా జగదీష్ అదాహల్లి బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని ఆయన జిల్లాలోని శాంతిభద్రతలు ,పరిరక్షణ ప్రజలు భద్రత, బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,ఎస్సీ ఎస్టీ



అత్యాచార నిరోధక చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని ,దళితులకు మహిళలకు,రక్షణ, వారి సమస్యల పట్ల శ్రద్ధ చూపాలని, జిల్లాలో గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని, జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను ముందుగా గుర్తించి గ్రామాలలో గొడవలు జరగకుండా ముందస్తు పికెటింగ్ ఏర్పాటు చేసి శాంతి భద్రతలను కాపాడాలని, స్కూల్స్ కాలేజీల వద్ద పోలీసువారి నిఘా ఏర్పాటు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాలలో పౌరహక్కులపై, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలని వారు ఎస్పీని కోరారు.

జిల్లాలోని పలు సమస్యలపై వారు ఎస్పీ వినతి పత్రాన్ని అందజేశారు.

డివిఎంసి సభ్యులు ప్రజా సంఘ నాయకులు ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని ఆయన క్షుణ్ణంగా చదివి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారని వారు అన్నారు. అలాగే జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలు పట్ల ప్రజల అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయని ఎస్పీ వారిని అడిగి తెలుసుకున్నారు. నూతన ఎస్పీనీ కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్) చింతపల్లి లాజర్ బాబు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యరసాని జక్రయ్య, పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు షేక్ జహీరాబీ తదితరులు ఉన్నారు.

# 'ఎక్స్‌పోజర్ విజిట్' శిక్షణా కార్యక్రమం

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**అక్టోబర్ 06/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్డబ్ల్యూపిసి షెడ్ వద్ద ప్రత్యేక అవగాహన మరియు 'ఎక్స్‌పోజర్‌విజిట్'శిక్షణాకార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు, గ్రీన్ అంబాసిడర్లకు తడి-పొడి చెత్తను వేరుచేయడం, వర్మి కంపోస్ట్ తయారుచేసే విధానం మరియు ఎస్డబ్ల్యూపిసి షెడ్ సమర్థవంతమైన నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. భారతి, డిప్యూటీ ఎంపీడీవో




ఎం.వి.రెడ్డి, సీతానగరం పంచాయతీ ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యం, పంచాయతీ సిబ్బంది మరియు గ్రీన్



అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆమడగూరు మండలంలో రూ.13.52 కోట్లతో 57 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

**జనసముద్రం న్యూస్ ,6/10/2026**

పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రిడాక్టర్పల్లెరఘునాథ్ రెడ్డికి అడుగడుగునాలి అపూర్వ స్వాగతం

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గల్లంతే

జగన్ పార్టీకి ఓటు వేస్తే గ్రామాలు వినాశనమే

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే మన లక్ష్యం





మండలంలో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా లిపుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి.

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆమడగూరు మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలో రూ. 13.52 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న 57 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పలుచోట్ల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ప్రజల ఆదరణ చూస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉంది: ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, ఆప్యాయత ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోందన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.

పంచాయతీల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ తదితర స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌కు భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలుపెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో అభివృద్ధికి కొత్త ఊపునిచ్చే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెంచాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి పలుమార్లు నియోజకవర్గ అవసరాలను తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఆ కృషికి అనుగుణంగా పుట్టపర్తి ప్రాంతంలో రక్షణ, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని పల్లె సింధూర రెడ్డి తెలిపారు. వీటి ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.

అదేవిధంగా ఆమడగూరు మండలంలో రిలయన్స్ సహకారంతో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆమడగూరు మండలంతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.

193 చెరువులు, రెండు రిజర్వాయర్లకు కృష్ణా జలాలు తీసుకురావడమే లక్ష్యం

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన 193 చెరువులు, రెండు రిజర్వాయర్లను నీటితో నింపడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.

హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను నియోజకవర్గానికి తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తే వ్యవసాయం, తాగునీరు, పారిశ్రామిక రంగం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు: మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం రూ. 2,500 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు చెప్పారు. అదే విధంగా నియోజకవర్గానికి భారీ ప్రాజెక్టులను తీసుకురావడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.

2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తోందని అన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటి శ్రీనివాస్ రెడ్డి యువ నాయకులు శ్యాంబాబు మాజీ మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ కృష్ణమూర్తి రాష్ట్ర అర్బన్ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ కాలెనాయక్ కుమార్ రెడ్డి నాగేందర్ రెడ్డి రఘువీరా రెడ్డి మండల సర్వే సురేందర్ రెడ్డి బాలు రామాంజనేయులు రాష్ట్ర డైరెక్టర్లు, ఆమడగూరు మండల ప్రజాప్రతినిధులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేకమైన ఆహ్వాన పలికిన టిడిపి నాయకులు కానగ మధు అంజనప్ప

**జనసముద్రం న్యూస్ 6/10/2026**

సత్యసాయి జిల్లా అమడగురు మండలం జెకె పల్లి గ్రామపంచాయతీ కందుకూరు పల్లి లో ఎస్సీ కాలనీ దగ్గర నుండి ఊర్లో నాగలకట్టవరకు పూలమాలతో టిడిపి సీనియర్ నాయకులు ఖానాగంజినప్ప కుమారుడు కానగ మధుసూదన్ సంధ్యారాణి పూలమాలతో మండలంలోపలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డికి కందుకూరు పల్లి ఎస్సీ కాలనీ వాసి అయిన కానగ అంజనప్ప కుమారుడు కానగ మధు సంధ్యారాణి వారి అత్త మామలు పెద్ద ఎత్తున జనాభాతో ప్రజలతో రోడ్డు పొడుగునా పూలమాలలు చల్లి హారతులతో ఆహ్వానం పలికినారు ఈ కార్యక్రమంలో కానక మధు మాట్లాడుతూ మా తాతల మా నాన్నగారి కాలం నుండి తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి దాదాపు 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీని వీడకుండా ప్రతిపక్షాలు పార్టీ వాళ్లు ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులు పెట్టిన మా కుటుంబానికి రావలసిన ప్రభుత్వ పథకాలు ఏవి అన్నీయకుండా అడ్డుపడిన మేము ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కూలీనాలు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఆటో నడుపుకుంటూ నా కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నాను తెలుగుదేశం పార్టీలో మా నాన్న తర్వాత నా వంతు సహాయంగా పార్టీకి సేవ చేసేందుకు నేను పది సంవత్సరాల నుండి ముందుకు వచ్చాను ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ అండదండలు ఉండి నాకు ఏ సమస్య ఎదురైనా నా వెంట తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఉంటుందని అదేవిధంగా నేను గత సంవత్సరం నుండి పార్టీకి పనిచేస్తున్నాను కానీ పెద్దలు నాపైన దయవుంచి పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నా కుటుంబం ని గుర్తించి నాపైన దయవుంచి నా కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎప్పటికీ అన్నదండలు నుండి పార్టీ సేవ చేస్తానని ఎన్నో సేవలు చేసేందుకు ముందు ఉంటామని మా కుటుంబ సభ్యులే కాకుండా నాతోటి బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు ప్రజలు కూడా నేను వారికి సహకరించి వారితో పార్టీకి సేవ చేయించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని పార్టీ నుండి ఇంతవరకు ఏ ప్రతిఫలాన్ని ఆశించకుండా పనిచేస్తానని నా కుటుంబానికి పెద్దలు ఏమైనా ప్రతిపాలాన్ని అందించాలంటే పెద్దలు అంగీకారంతోనే నేను స్వీకరిస్తానని మాజీమంత్రి పెద్దలు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు నా కుటుంబ సభ్యులతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండ్ ప్రెసిడెంట్ మండల కన్వీనర్ కమ్మల సుబ్బయ్య టిడిపి సీనియర్ మండల టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి కుమార్ రెడ్డి నాగేందర్ రెడ్డి జెకె పల్లి చలమయ్య శేఖర నారాయణస్వామి ఆంజనేయులు మండల సర్వే సురేంద్ర బాలు రెడ్డప్ప ప్రసాద్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కందుకూరుపల్లి కృష్ణమూర్తి టిడిపి సీనియర్ నాయకులుపెద్దన్నకాడఉత్తప్పసోమశేఖరుకందుకూరు పల్లి టిడిపి నాయకులు ప్రజలు గ్రామస్తులు ప్రజలు యువ నాయకులు మేధావులు పెద్దలు టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# వర్షాలు పడి...పంటలు సమద్ధిగా పండాలని వరుణ హోమం.





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.06.**

మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో మంగళవారం అమ్మవారి సన్నిధిలో దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు వర్షాలు సంమద్ధిగా పడుటకు వరుణ జపం, వరుణ హోమం చేపట్టారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్రబాబు, మన్నెం వీర నాగేంద్రరావు, నూతలపాటి లక్ష్మీ పావని, పెన్నేరు వీర వెంకట నాగ లీల శేఖర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి గా మీసాల పవన్ కళ్యాణ్ నియామకం



మీసాల పవన్ కళ్యాణ్, అమరావతి పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి.

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6;**

అమరావతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డేగల సైదరాజు, ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు ఆదేశాల మేరకు.. ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గా మీసాల పవన్ కళ్యాణ్ ను నియమిస్తూ అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. పవన్ కళ్యాణ్ వృత్తి రీత్యా డాక్యుమెంట్ రైటర్ గా పని చేస్తుంటారు. తన నియామకానికి కృషి చేసిన నవులూరి శివారెడ్డి కి ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

# తొలిరోజే కురిసిన వర్షం.. వరుణుడి కరుణ





**జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/ అక్టోబర్ 6 /ద్వారకాతిరుమల**

వర్షాల కోసం ద్వారకాతిరుమల క్షేత్రంలో నిర్వహిస్తున్న వరుణానువాక జపం తొలిరోజే ఫలించింది. మంగళవారం జపం ప్రారంభించిన కొద్దిసేపటికే సాయంత్రం చిరుజల్లులు కురవడంతో భక్తులు వరుణుడి కరుణగా భావిస్తున్నారు. ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు పూజలో పాల్గొన్నారు. తొలి రోజు వరుణ జపం వైభవంగా ప్రారంభమైంది. వేద పండితులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం అనంతరం వృషభ శృంగ మహామంత్రవరుణజపాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, లోకకళ్యాణార్థం దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ పూజలు 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు.ఈ జపం తొలిరోజు సాయంత్రమే వర్షం పడడంతో భక్తులు వరుణ దేవుని కరుణగా భావిస్తున్నారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి గా ఏ.ఆంజనేయరెడ్డి నియామకం



ఏ.ఆంజనేయరెడ్డి, అమరావతి పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి.

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 6;**

అమరావతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డేగల సైదరాజు, ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు ఆదేశాల మేరకు అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి గా ఏ.ఆంజనేయరెడ్డి ని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆంజనేయ రెడ్డి వృత్తి రీత్యా గుంటూరు మిర్చి యార్డులో మిర్చి వ్యాపారం చేస్తుంటారు. తన నియామకానికి కృషి చేసిన నవులూరి శివారెడ్డి కి ఈ సందర్భంగా ఆంజనేయ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎంపీటీసీల పదవీ కాలం ముగిసినా వేతనాలేవి..!

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.06.**





ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాలు విడుదల కాకుండా పోయాయి. గుడివాడ నియోజకవర్గంలో 37మంది ఎంపీటీసీల పదవీ కాలం ముగిసినా వారికి గౌరవ వేతనాలను ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఆసక్తి చూపటం లేదు. కేవలం మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎక్కువ మంది ఎంపీటీసీలు ఎన్నికల కావటంతో వారికి వేతనాలను ఏళ్ల తరబడి నిలిపివేశారు. తమ వదవీకాలం బకాయిలు వెంటనే చెల్లించాలని ఎంపీటీసీలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం ప్రజల మధ్య ఉన్న ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనాలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీటీసీల పదవీకాలం పూర్తి కావటంతో బకాయిలన్నింటినీ క్లియర్ చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం నెలకు ఎంపీటీసీ సభ్యునికి రూ. 3వేల చొప్పున గౌరవ వేతనం చెల్లించవలసిఉంది. ఇటీవల మండల కేంద్రాల్లోని జరిగిన వీడ్కోలు సమావేశాలు లేదా సర్వసభ్య సమావేశాలలో అధికారులను ఈ వేతనాలపై ఎంపీటీసీలు నిలదీశారు. తమ పదవీకాలం ముగిసిపోతున్నా.. ఈ చాలీచాలని రూ. 3వేల గౌరవ వేతనాన్ని కూడా మూడేళ్లుగా ఇవ్వకపోవడం దారుణమని వారు ఆరోపించారు. ఇప్పటికైనా తమకు రావలసిన గౌరవ వేతనాల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు.

హైకోర్టు ఆదేశాలూ బేఖాతరు...

మండా దిలీప్‌కుమార్, వడ్లమన్నాడు మాజీ ఎంపీటీసీ

హైకోర్టు కీలక ఆదేశాలను కూడా కూటమి ప్రభుత్వం బేఖాతరు చేస్తుంది. ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాల నిలిపివేత అంశంపై కోర్టులో దాఖలైన పిటిషన్లను పరిశీలించిన ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలకు రావలసిన పెండింగ్ గౌరవ వేతనాల బకాయిలను విడుదల చేయాలని పంచాయతీరాజ్ శాఖను హైకోర్టు ఆదేశించింది.

ప్రజాప్రతినిధులకు కూటమి ఇచ్చే గౌరవం ఇదేనా?

కొడాలి సురేష్, గుడ్లవల్లేరు మాజీ ఎంపీపీ

ప్రజలు రాజ్యాంగబద్ధంగా ఎనుకున్న ప్రజాప్రతినిధులకు కూటమి ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఇదేనా? క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం తిరిగే తమకు కనీసం ప్రయాణ ఖర్చులకు కూడా నిధులు ఇవ్వలేదు. గౌరవ వేతనాలను ఇవ్వకుండా ఎంపీటీసీలను అగౌరవపరుస్తున్నారు.

తక్షణమే విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలి...

ముక్కు సోమేశ్వరరావు, శేరీ దగ్గుమిల్లి మాజీ ఎంపీటీసీమా ఎంపీటీసీలకు ఇవ్వలసిన గౌరవ వేతనాల బకాయిలను తక్షణమే విడుదల చేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలి.తోకబెత్తిదేవలెవేతనాలు పెంచకపోయినా.. .ఆ అరకొర వేతనాల్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం చెల్లించలేక చతికిలపడిపోతోంది. ఇప్పటికైనా తమ గౌరవ వేతనాలను అందించి ప్రభుత్వం తన గౌరవాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉంది.

# వైఎస్సార్ సీపీ నేత దుగ్గిరాలకు కొడాలి నాని పరామర్శ



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.06.**

మండలంలోని అంగలూరు వైఎస్సార్ సీపీ నేత, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దుగ్గిరాల శేషుబాబుకు మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) మంగళవారం పరామర్శించారు. శేషుబాబు తండ్రి దుగ్గిరాల రాధాకష్ణ మోహన్ ఇటీవల మతి చెందారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు రాంప్రసాద్, కసుకుర్తి బాబ్జి, గ్రామ సర్పంచి మేడేపల్లి రవికుమార్, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్‌బాబు, గ్రామ ప్రముఖులు త్రిపురనేని ఆంజనేయప్రసాద్ తదితరులు శేషుబాబు కుటుంబాన్ని పరామర్శించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram